గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 221, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, గురువారం - 19 - సెప్టెంబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## బుల్డోజర్ కూల్చివేతలపై సుప్రీం ఆదేశాలు హైడ్రాకు వర్తించవు

ఏవీ రంగనాథ్ వివరణ



హైదరాబాద్ : బుల్డోజర్ కూల్చివేతలు నిలిపివేయాలని సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు ఉత్తర్ ప్రదేశ్ లో జరుగుతున్న విషయాలకు సంబంధించినవి అన్నారు. అవి హైడ్రాకు వర్తించవన్నారు. మిగతా..2లో

## భారత్‌లో మరో ఎంపాక్స్ కేసు నమోదు

యూఏఈ నుంచి వచ్చిన 38 ఏళ్ల వ్యక్తికి ఎంపాక్స్

ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు తెలిపిన కేరళ మంత్రి వీణాజార్జ్

వ్యాధి లక్షణాలు కనిపించడంతో శాంపిల్ తీసుకొని పరీక్షలకు పంపిన డాక్టర్లు




## జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభం..24 నియోజక వర్గాల్లో !




ఢిల్లీ: జమ్మూ కాశ్మీర్‌లో పోలింగ్ ప్రారంభమైంది. తొలి విడతలో భాగంగా పోలింగ్ ప్రారంభం అయింది. జమ్మూ కాశ్మీర్‌లోని 24 అసెంబ్లీ నియోజక వర్గాలకు పోలింగ్ ప్రారంభమైంది. ఆగస్టు 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జే-కేలో ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా విస్తృతంగా భద్రత ఏర్పాట్లు చేశారు. మిగతా..2లో

## బీసీలకు పెద్దపీట


### మంత్రి ఎస్.సవిత



అమరావతి : : బీసీలకు పెద్దపీట వేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. మంగళవారం సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గడిచిన అయిదేళ్లలో బీసీలు పూర్తిగా చితికిపోయారన్నారు. చంద్రబాబు రాకతో బీసీలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబ ునాయుడు నేతృత్వంలో 2లో

# ప్రతి ఇంటికి రూ.25 వేలు

- వరద బాధితులకు స్పెషల్ ప్యాకేజ్
- ప్రకటించిన సీఎం చంద్రబాబు



అమరావతి : గత పాలకుల నిర్లక్ష్యం, అక్రమాలు శాపంగా మారాయని, బుడమేరు పనులు పూర్తి చేసి ఉంటే ఇబ్బంది వచ్చేది కాదని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సీఎం మాట్లాడారు. వంద రోజుల్లో విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటూ ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. బుడమేరు పూర్తిగా దురాక్రమణ, కబ్జాలు చేశారని మండిపడ్డారు. మూడు బోట్లు వదిలిపెడితే కౌంటర్ వెయిట్‌ను ఢీకొట్టాయని, 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే సమయంలో బోట్లు వదిలారని తెలిపారు. సాధారణ స్థితికి రావడానికి పది రోజులు పట్టిందని, గత ప్రభుత్వం ఉండి ఉంటే ఆరు నెలలైనా సరిపోయేది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులకు యూసీలు ఇవ్వలేదన్నారు. పోలవరానికి ఇచ్చిన కేంద్ర నిధులను మళ్లించారన్న సీఎం, పంచాయతీరాజ్ విభాగంలో రూ.990 కోట్లు మళ్లించారని, ధాన్యం ఇచ్చిన రైతులకు రూ.1650 కోట్లు బకాయిలు పెట్టారని తెలిపారు. రూ.10.5 లక్షల కోట్లు అప్పు, రూ.లక్ష కోట్ల బిల్లు చెల్లించాలని పేర్కొన్నారు. ఖర్చు పెట్టిన డబ్బులను ఖాతాలో చూపలేదన్న సీఎం, వరదల బాధితుల సాయానికి భారీ స్పందన వచ్చిందని అన్నారు. వరద బాధితులకు ప్రత్యేక ప్యాకేజీని సీఎం ప్రకటించారు. వరద బాధితులకు ప్రత్యేక ప్యా కే జ్

**విజయవాడ సహా ఇటీవల వర్షాలు, వరదలకు నష్టపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. సర్వం కోల్పోయిన బాధితులు మళ్లీ నిలదొక్కుకునేలా ఊతమిచ్చింది. క్షేత్రస్థాయిలో నష్టం అంచనాలపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదికలను పరిగణలోకి తీసుకున్న సీఎం చంద్రబాబు పరిహారం వివరాలను ప్రకటించారు.**

బ ు డ వే ు ర ు ముంపులో మునిగిన విజయవాడ నివాసితులకు ముందెన్నడూ లేని విధంగా పరిహారం ప్రకటించింది. గ్రౌండ్ ఫ్లోర్ వరకూ మునిగిన ప్రతీ ఇంటికి 25 వేలు మిగతా..2లో

## దేశవ్యాప్తంగా జనగణన

### త్వరలోనే అధికారిక ప్రకటన!



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా జనగణన నిర్వహణపై అమిత్ షా ఓ ప్రకటన చేశారు. జనాభా లెక్కల ప్రక్రియపై త్వరలోనే ఒక అధికారిక ప్రకటన వెలువడుతుందని వెల్లడించారు. 2020 నుంచి వాయిదా పడుతూ వస్తున్న జనగణన ప్రక్రియపై కేంద్ర మంత్రి అమిత్? షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలకు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడుతుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మిగతా..2లో



## 100 రోజుల్లోగా గుంతలు లేని రహదార్లుగా తీర్చిదిద్దండి

అమరావతి : రాష్ట్రంలోని రహదార్లను గుంతలు లేని రహదార్లుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆర్అండ్బి శాఖ అధికారులను ఆదేశించారు. విద్య,ఉన్నత విద్య,మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్ 2లో



## ఎనర్జీ స్టోరేజ్ క్యాపిటల్‌గా ఏపీని మార్చుతాం

### మంత్రి గొట్టిపాటి

## విచారణ చేయించండి

### - సీఎం చంద్రబాబును

## కోరిన వైఎస్ సునీత

వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదుతో అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌తో పాటు తమపై అక్రమ కేసు పెట్టారు


కృష్ణారెడ్డి ఫిర్యాదులో నిజానిజాలు, సీబీఐ ఎస్పీ రాంసింగ్ పై కేసు వంటి అంశాలపై విచారణ చేయించాలి



అమరావతి/పులివెందుల : సీఎం చంద్రబాబును వివేకా కుమార్తె సునీత దంపతులు కలిశారు. వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదుతో అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌తో పాటు తమపై అక్రమ కేసు పెట్టారని సునీత తెలిపారు. కృష్ణారెడ్డి ఫిర్యాదులో నిజానిజాలపై విచారణ చేయించాలని కోరారు. సునీత ఫిర్యాదుపై సీఎం సానుకూలంగా స్పందించారు. వివేకా కుమార్తె డాక్టర్ సునీత దంపతులు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌తో పాటు తమపై మిగతా..2లో

# మళ్లీ చెప్తున్నా..! రాజీవ్ విగ్రహాన్ని తరలిస్తా

## సకల మర్యాదలతో తరలించి తీరతాం - కేటీఆర్



హైదాబాద్ : తెలంగాణ భవన్‌లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం సందర్భంగా నిర్వహించిన జాతీయ సమైక్యతా దినోత్సవంలో కేటీఆర్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసిందని అన్నారు. జనం చికెన్ గున్యాలు, విష జ్వరాలు, డెంగీతో బాధపడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ విధించే పరిస్థితి ఉందని మొత్తం పాలన పక్కన పెట్టి.. కేసీఆర్, బీఆర్ఎస్‌ను దూషించటమే పనిగా రేవంత్ రెడ్డి పెట్టుకున్నారని అన్నారు. రేవంత్, నీకు చేతనైతే మీరు ఇచ్చిన 420 అడ్డగోలు హామీలను అమలు చేసి చూపించండని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ఎదుట నెలకొల్పడాన్ని కూడా కేటీఆర్ మరోసారి తప్పుబట్టారు. తాము అధికారంలోకి రాగానే కచ్చితంగా సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అక్కడి నుంచి తీసేసి గాంధీ భవన్‌కు తరలిస్తామని తేల్చి చెప్పారు. రాజీవ్ గాంధీ అంటే రేవంత్ రెడ్డికి అంత ఇష్టంగా ఉంటే జూబ్లీహిల్స్ లోని మిగతా..2లో

**సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం సందర్భంగా నిర్వహించిన జాతీయ సమైక్యతా దినోత్సవంలో కేటీఆర్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ రాజీవ్ గాంధీ విగ్రహంపై మాట్లాడారు. తెలంగాణలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇకనైనా పాలనపై ఫోకస్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.**


# ఒకే వేదిక పంచుకోనున్న రేవంత్ రెడ్డి, కేటీఆర్..



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒకే వేదికను పంచుకోనున్నారు. ఈ నెల 21 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న ఏచూరి సంస్మరణ సభకు ఈ నేతలు ఇద్దరూ హాజరుకానున్నారు. దీంతో వారిద్దరి భేటీ ఎలా ఉండబోతోంది.. వారు ఎలా పలకరించుకుంటారనే విషయంపై రాజకీయవర్గాల్లో ఆసక్తి నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంత సమయం ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ.. ఆ తర్వాత హామీల అమలుకు సంబంధించి ఎక్కడికక్కడ నిలదీస్తోంది. ఆరు గ్యారంటీలు సహా కాంగ్రెస్ హామీలన్నీ అమలులో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ దాదాపుగా రోజూ విమర్శలు చేస్తున్నారు. ట్విట్టర్ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. వివిధ కార్యక్రమాలలో సీఎం రేవంత్ రెడ్డిని సూటిగా నిలదీస్తూ, పదునైన విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా అంతే దీటుగా ప్రతి విమర్శలు చేస్తోంది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి, కేటీఆర్ ల మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది. తెలంగాణ తల్లి, రాజీవ్ గాంధీ విగ్రహాల ఏర్పాటుపై ట్వీట్లు, కౌంటర్ ట్వీట్లతో విమర్శలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే వారిద్దరి భేటీపై రాజకీయ వర్గాలతో పాటు సామాన్యులలోనూ ఆసక్తి నెలకొంది. కాగా, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎం పార్టీ ఏచూరి సంస్మరణ సభ నిర్వహించనుంది. ఈ సభకు హాజరుకావాలంటూ ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, అటు కేటీఆర్ ను సీపీఎం నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి వారిరువురూ హాజరవుతున్నట్లు సమాచారం.

## దీపావళికి ఉచిత గ్యాస్ ఇస్తాం


- కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు
- మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్లో కూటమి ఎమ్మెల్యేలతో చంద్రబాబు సమావేశం
- సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తామని వెల్లడి
- మూడు పార్టీలు ఇదే సమన్వయంతో ముందుకెళ్లాలని పిలుపు



అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులైన సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ ను దీపావళికి అందిస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తామని వెల్లడించారు. ఇవాళ మంత్రివర్గ సమావేశంలో చాలా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వరద బాధితులందరికీ సాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. తప్పులు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు. తప్పిదాలకు పాల్పడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని పేర్కొన్నారు. చట్టాన్ని పరిరక్షించడానికి వ్యవస్థలు ఉన్నాయని, చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు.

## 'మహిళలు నైట్ షిఫ్ట్ లు చేయొద్దని ఎలా చెబుతారు?

": సుప్రీంకోర్టు ఆగ్రహం



బెంగాల్ : మహిళా వైద్యులను నైట్ షిఫ్టులో నియమించరాదని ఆదేశిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ పై సుప్రీంకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ నోటిఫికేషన్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సూచించింది. ఆగస్టు 9న కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో పీజీ చదువుతున్న ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం, హత్య నేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య కేసును సుమోటోగా విచారించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ మహిళా వైద్యులను ఎందుకు పరిమితం చేయాలనుకుంటున్నారని బెంగాల్ ప్రభుత్వ న్యాయవాది కపిల్ సిబల్ ను ప్రశ్నించారు. మిగతా..2లో

# ప్రజా పాలన ప్రజలెక్కడ !




మల్లాపూర్(గౌతమ్ న్యూస్): సెప్టెంబర్ 17 న ప్రజా పాలన దినం కావడంతో మల్లాపూర్ మండల గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయలేకపోయారు అధికారులు, పై నుండి ఆదేశాలు లేవా లేక మాకెందుకు లే అనుకున్నారో తెలియదు మల్లపూర్ మండల్ వ్యాప్తంగా వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు ఉపాధ్యాయులు ఆశ వర్కర్ సిఏ అంగన్వాడి ఆయా సఫాయి కారోబర్ ఫీల్డ్ అసిస్టెంట్ ఇలా వివిధ సిబ్బంది అధికారులు ఒకరిద్దరూ బయట వారు తప్ప ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరపలేకపోయారు అధికారులు,గ్రామాలలో సర్పంచ్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది, ఇన్చార్జ్ సర్పంచులుగా ఉన్న అధికారులు కనీసం జెండా ఆవిష్కరణలో కూడా పాల్గొనలేదు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛధనం పచ్చదనం నాటుదాం అమ్మ పేరు మీద ఒక చెట్టు కార్యక్రమాలను అధికారులే నీరు కారుస్తున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు ఇలానే కొనసాగితే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ పార్టీ బీసీనేత ఒకరు తెలిపారు

## అంగన్వాడీలో అక్షరాభ్యాస కార్యక్రమం!!




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామపంచాయతీలో లోని 3 వ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషక అభియాన్ లో భాగంగా పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలా అమృతం పిల్లలకు ఎలా పెట్టాలి ఎన్ని రకాలుగా చేసి తినిపించవచ్చు, కూల్ డ్రింక్స్, జింక్ తో కూడిన తిని పదార్థాలు గర్భవతులు, బాలింతలు,పిల్లలు తినకూడదని మంచి పోషకాలు ఉన్న ఆహారం తినడం ద్వారా తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు . ఈ కార్యక్రమంలో, సూపర్వైజర్ బి నిర్మల,సులానగర్ 3 అంగన్వాడి కేంద్రం టీచర్ పి. రాజేశ్వరి ఆయా బి. రమ, తల్లులు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదగా పూర్వకంగా కలసిన




మెట్ పల్లి (గౌతమ్ న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసం లో మర్యాదగా పూర్వకంగా కలసిన కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డేలీగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు..

## శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ పెద్దగొని జిన్నారం శివకుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా

### స్కూల్ విద్యార్థులకు పెన్నులు పలకలు పంపిణీ




నర్సాపూర్(గౌతమ్ న్యూస్): శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ ,హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని చిన్నారం శివకుమార్ గౌడ్ సందర్భంగా డి ఎన్ టి స్కూల్ నాను తండాలో స్కూల్ పిల్లలకు పలకలు, పెన్నులు,, పెన్సిల్స్, కలర్ పెన్సిల్స్, చాక్లెట్లు పంపిణీ చేసిన బిక్య . తండా మాజీ ఉప సర్పంచ్ కిషన్ నాయక్. ఈ కార్యక్రమం స్కూల్ హెచ్ఎం గౌస్య,కుమార్ గారిఆధ్వర్యంలో చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తండా యువకులు డి రమేష్ కె.గోవింద్, డి రవీందర్ అంగన్వాడి టీచర్ సుగుణ తదితరులు మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా గణపతి అన్న ప్రసాద వితరణ!!



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి ఎక్స్ రోడ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకుని సందర్భంగా ఈరోజు అన్న ప్రసాద వివరణ చేయడం అన్ జరిగింది ఈ కార్యక్రమం ను ఇల్లందు శాసనసభ్యులు కొరం కనకయ్య గారి సతీమణి శ్రీమతి కొరం లక్ష్మీ గారు ప్రారం భించాడం జరిగింది ఈ అన్న



ప్రసాద వివరణ దాతలు తోటకూరి. శ్రీనివాస్ సంధ్య దంపతులు (అడ్వకేట్ ఖమ్మం ), మహేంద్రసింగ్ ( బాలాజీ కిరాణా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం గణేష్ నవరాత్రులలో దాతల అందరి కి శాలువ తో కొరం. లక్ష్మీ సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి. సురేష్, టేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి దీప్తి,ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ దేవా,ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్ నాయకులు, దాతలు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ ఫిరాయింపుదారులపై చర్యలు లేనట్టేనా!!

## హైకోర్టు ఆదేశాలు బేకాతరు!!

## కుర్చీ కోసం పాకులాట!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు జోక్యం చేసుకున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు పార్టీ పిరాయింపుదారులపై పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను గౌరవ హైకోర్టు ఫిరాయింపుదార్ల పై తీసుకున్న చర్యలపై వివరణ



కోరినప్పటికీ ప్రభుత్వం ఎందుకు మీనా వేషాలు లెక్కిస్తుందని పలువురు ప్రతిపక్ష పార్టీల నాయకులు కన్నెర చేస్తున్నారు, ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి జంపు జిలాని చేస్తూ స్వార్థ రాజకీయాల పాల్పడుతున్న కిరాయిపుదారులను కట్టడి చేయాలని న్యాయస్థానాలు పదేపదే ప్రభుత్వాలను హెచ్చరించినప్పటికీ ఆచరణలో అమలు చేయలేక పార్టీ ఫిరాయింపులన ప్రోత్సహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం లో అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపి పార్టీ నుంచి ఎంతోమంది నాయకులు మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రులు, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ ఫిరాయించి టిఆర్ఎస్ పార్టీలో చేరడం ఆ తర్వాత ఇటీవల 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో వలసల పరంపరం కొనసాగింది, పదవి లేకుంటే పాకులాడుతూ కుర్చీ కోసం తహతహలాడుతున్నారని అధికార దాహంతో రాజకీయాన్ని అపవాస్యం చేస్తున్నారని నమ్మిన పార్టీని నమ్మిన సిద్ధాంతాన్ని నట్టేట ముంచుతూ రాజకీయాలను రాబందులుగా చేస్తూ పార్టీకి పంగనామ పెడుతున్న మహానుభావులు మా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారని ఎక్కడ చూసినా విమర్శలు వస్తున్నాయి, ఏ పుటకాపూట మాట మారుస్తూ మెడలో కండువా మారడం ఖద్దరు చొక్కాలు ధరించడం ప్రజలను నట్టేట ముంచుతున్నారని పలువురు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు, గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ అప్పట్లో పార్టీ ఫిరాయింపులపై అప్పటి అధికార టీఆర్ఎస్ ప్రభుత్వం పై విమర్శలు పిక్కు పెట్టి పదేపదే ఫిరాయింపుదారులపై చర్య తీసుకోవాలని చెప్పిన కాంగ్రెస్ ఇటీవల తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీ ఫిరాయింపులను ఎందుకు ప్రోత్సహిస్తుందని టిఆర్ఎస్ ,బిజెపి పార్టీల నాయకులు ప్రశ్నిస్తున్నారు, మొత్తం మీద ఏది ఏమైనప్పటికీ పార్టీ ఫిరాయింపులు మూడు ముక్కలాట మాదిరిగా బిజెపి, కాంగ్రెస్ ,టీఆర్ఎస్ పార్టీలో సర్వసాధారణంగా కొనసాగుతున్నాయి, పార్టీ ఫిరాయించిన నాయకులను గ్రామాలలో ప్రజలు ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమవుతుందని పలువురు అంటున్నారు,ఇప్పటికైనా ప్రజలలో విశ్వాసం నమ్మకాన్ని కోల్పోకుండా వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్టీ ఫిరాయింపులను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రజాక్షేత్రంలో ప్రజల తీర్పుకు తల్లడిల్లిపోక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు, అంతేకాక పార్టీ ఫిరాయింపుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాలని రాజకీయ విశ్లేషకులు డిమాండ్ చేస్తున్నారు,

# బతుకమ్మ చీరలు లేనట్టే

## ఉగాదికి నాణ్యమైన చీరల పంపిణీ!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో 2017 సంవత్సరంలో ప్రతి దసరా పండుగకు తెలంగాణ ఆడపడుచులకు ఉచితంగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి చేపట్టిన అప్పటి ప్రభుత్వం 2023 ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం మొట్టమొదటి దసరా బతుకమ్మ పండుగ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చేనెల 12న దసరా పండుగ జరుపుకుంటున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు బతుకమ్మ చీరల పంపిణీ పై ఎలాంటి స్పష్టతగాని ఇవ్వలేదు, ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాణ్యమైన



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తామని అది కూడా వచ్చే ఉగాది పండుగ నాటికి ఒక్కొక్క మహిళా సంఘం లోని సభ్యులకు రెండు చీరల చొప్పు నాణ్యమైన చీరలను అందిస్తామని ప్రకటించారు ,దీంతో ఈ దసరా పండుగకు బతుకమ్మ చీరల పంపిణీ లేనట్టే గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ లో భారీ అక్రమాలు జరగడమే కాక నాణ్యతలేని చీరలను పంపిణీ చేశారని అప్పట్లో



మహిళలు వ్యతిరేకించడం చీరలను కాల్చి వేయడం వంటి సంఘటనలు జరిగిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి సమస్య రాకుండా కొంత ఆలస్యమైన పర్వాలేదు కానీ మాన్యమైన



చీరలు అందించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది, గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు కలిగి 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరను పంపిణీ చేశారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున అందించడానికి ప్రణాళిక రచించింది, ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 13,181 స్వయం సహాయక సంఘాలలో 1,49,000 మంది మహిళలు ఉన్నారు, అదేవిధంగా వనపర్తి జిల్లాలో 7,552 సంఘాలలో మొత్తం 89,000 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు, అదేవిధంగా గద్వాల జిల్లాలో 6,975 స్వయం సహాయక సంఘాల లో 77 వేల మంది మహిళలు, నారాయణపేట జిల్లాలో 8,242 సంఘాల గాను మొత్తం 93 వేల మంది మహిళలు, మహబూబ్నగర్ జిల్లాలో 11,313 మహిళా సంఘాలలో 1,27,000 మంది చొప్పున మహిళా సభ్యులు సంఘంలో ఉన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు బతుకమ్మ చీరలను తయారుచేసి పంపిణీ చేసే పరిస్థితి లేకపోవడంతో ఉగాది పండుగలు నాటికి అన్యమైన చీరలు పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టినట్టు దీనివల్ల మహిళా సంఘ సభ్యులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు, కొంత ఆలస్యమైన నాణ్యమైన చీరలు అందించాలని మహిళా సంఘ సభ్యులు కోరుతున్నారు, కొత్త మీద బతుకమ్మ దసరా పండుగ కు చీరల పంపిణీ ఉండదని స్పష్టంగా అర్థమైంది,

# గ్రామపంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలియచేయాలని

## స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యాచందన తెలిపారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : బుధవారం ఐడిఓసి కార్యాలయ మినీ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఓటరు జాభితాలో అబ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా విడుదల చేసినట్టు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల అనుసరించి అసెంబ్లీ ఓటరు జాబితా నుండి గ్రామపంచాయతీ ఓటరు జాబితా సిద్ధం చేసినట్టు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 484 గ్రామపంచాయతీలు ఉన్నాయని అందులో ఐదు గ్రామపంచాయతీలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం లేదని ఆమె తెలిపారు. భద్రాచలం డివిజన్లో సీతానగరం, శాంతి నగరం భద్రాచలం మరియు బూర్గంపాడులకు సంబంధించి సారపాక, ఐటీసీలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం 18-09-24 బుధవారం జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, 19-09-24 గురువారం మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, అన్ని పార్టీల ప్రతినిధులు మండల, గ్రామస్థాయి ప్రజలలో అవగాహన కల్పించి తమ ఓటు ఉన్నదో లేదో పరిశీలన చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు తమ ఓటు లేదని, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిందని, ఒక వార్డు నుంచి మరొక వార్డుకు మారిందని, ఆందోళన పడకుండా, ముందుగానే తమ తమ ఓటును పరిశీలించుకుని అభ్యంతరాలుంటే తెలియచేయాలని తెలిపారు. ఈ నెల 14 నుంచి 21 వరకు ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలు తెలపాలని, అట్టి అభ్యంతరాలపై జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఎంపీఓలు, ఎంపీడీవోలు క్షుణ్ణంగా పరిశీలించి ఈ నెల 26న నివేదిక సమర్పిస్తారని అన్నారు. సెప్టెంబర్ 28వ తేదీన ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని, తరువాత ఎలాంటి మార్పులు చేర్పులకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. మండల, గ్రామపంచాయతీ ప్రజలు, పూర్తి అవగాహనతో ఇట్టి జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలని తెలిపారు. మన జిల్లాలో ఎన్నికలు నిర్వహించే 479 గ్రామపంచాయతీలలో 4232 వార్డులు ఉన్నాయని, ఆరు లక్షల ఇరవై మూడు వేల 940 మంది ఓటర్లు ఉన్నారని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మూడు విడతలలో ఎన్నికలు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడత భద్రాచలం డివిజన్లో, రెండవ విడత కొత్తగూడెంలోని ఏడు మండలాలు, మూడవ విడత కొత్తగూడెంలోని మిగిలిన ఏడు మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. సాధ్యమైనంతవరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ భవనాలలోనే ఏర్పాటు చేస్తామని, ఒకవేళ ఎక్కడైనా ప్రభుత్వ భవనాలు శిథిలావస్థలో ఉంటే అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల ఆమోదం మేరకు ప్రైవేటు భవనంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి లక్ష్మణ్ అగర్వాల్, సిపిఐ ప్రతినిధి సలిగంటి శ్రీనివాస్, బిజెపి పార్టీ నుండి నోముల రమేష్, సిపిఎం పార్టీ నుండిఅన్నవరపు సత్యనారాయణ, బహుజన సమాజ్ పార్టీ నుండి ఎర్ర కామేష్ సిహెచ్ వెంజన్ కుమార్ భద్రాచలం డివిజన్ పంచాయతీ అధికారి ఎం సుధీర్ కుమార్ ,కొత్తగూడెం డిజిటల్ పంచాయతీ అధికారి వై. రమణరావు తదితరులు పాల్గొన్నారు.

## నూర్ భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ రబ్ ని సన్మానం..



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణ 9వ వార్డులోని ఇటీవల నూర్ భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ రబ్ ని మరియు ఆర్టీసీ ఉద్యోగి ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా గట్ల రమేష్ ని వారి ఇంటికి వెళ్లి శాలువతో సత్కరించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు స్థానిక 9వ వార్డ్ కౌన్సిలర్ మొరపు గంగాధర్ కౌన్సిలర్ బంగారు కళ్ళ కిషోర్, నాయకులు ఎనుగందుల శ్రీనివాస్, జావిద్, వెంకటేష్, సలీం, మొరపు తేజ, గజంగి రాజు, మహేష్, రవి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ డాక్టర్స్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ శ్రీలక్ష్మి



ఖానాపురం(గౌతమ్ న్యూస్): ఖానాపురం మండల పశు వైద్యాధికారిని డాక్టర్ శ్రీలక్ష్మి వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షు రాలిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవక్ష్మి మాట్లాడుతూ ... వెటర్నరీ డాక్టర్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు వెటర్నరీ డాక్టర్స్ సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తానన్నారు.డాక్టర్ శ్రీలక్ష్మి ఎన్నిక పట్ల సన్నిహితులు, అధికారులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి సీతక్క ఇలాకా లో తొలి కంటైనర్ పాఠశాల



ములుగు(గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో తొలి కంటెయినర్ స్కూల్ అందుబాటులోకి వచ్చింది. తొలిసారిగా ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ స్కూల్‌ను కంటెయినర్‌లో ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలను పంచా యతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ప్రారంభించారు. ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామం ఉంది. ప్రస్తుతం గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిథిలావస్తకు చేరుకుంది. అయితే అటవి ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులి వ్వలేదు. దీంతో ఇక్కడ కంటెయినర్ పాఠశాల ఏర్పాటుకు మంత్రి సీతక్క శ్రీకారం చుట్టారు. ములుగు నియోజకవర్గం లోని తాడ్వాయ్ మండలం లో కంటైనర్ ఆసుపత్రిని మంత్రి సీతక్క అందుబా టులోకి తేవడంతో స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. అదే కోవలో ఇప్పుడు కంటేయి నర్ పాఠశాలను ప్రారంభిం చారు. ఈ కంటెయినర్ పాఠశాల 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుం ది. ఇందులో ఇద్దరు టీచర్లు పనిచేస్తుండగా..వారితో పాటు విద్యార్థులు సౌకర్య వంతంగా కూర్చునే విధం గా కంటేయినర్ పాఠశాల ను అందుబాటులోకి తెచ్చారు.

## 2,050 స్టాఫ్నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్ వైద్యారోగ్యశాఖ లో ఆరోగ్య శాఖలో 2,050 స్టాఫ్నర్సు పోస్టుల భర్తీకి వైద్యారోగ్య సేవల నియామక మండలి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా డీహెచ్, డీఎంఇ, కుటుంబ సంక్షేమ విభాగంలో 1,576, టీవీవీపీలో 332, ఆయుష్లో 61, ఎంఎన్జే క్యాన్సర్ ఆస్పత్రిలో 80, ఐపీఎంలో ఒక పోస్టును భర్తీ చేయనున్నారు. ఈ ఖాళీల్లో మార్పులు ఉండొచ్చనీ, ఖాళీలు పెరిగితే వాటిని జోడించడం, తగ్గించడం చేయొచ్చని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. అర్హులైన వారు ఈ పోస్టుల కోసం అక్టోబర్ 10 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబర్ 16న ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎడిట్కు అవకాశమిచ్చారు. నవంబర్ 17న ఆన్లైన్లో పరీక్ష నిర్వహిస్తారు. టీఎన్ఎ హర్షం-నర్సింగ్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల పట్ల తెలంగాణ (ప్రభుత్వ) నర్సెస్ అసోసియేషన్ (టీఎన్ఎ) హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపింది.

# క్రీడాకారులు గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో సమానముగా స్వీకరించాలి

### సింగరేణి కార్పొరేట్ జీఎం పర్సనల్ సెక్యూరిటీ కే శ్రీనివాసరావు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తి తో సమానముగా స్వీకరించాలి- సింగరేణి ఉద్యోగుల కంపనీ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు సమావేశములో జిఎం(పర్సనల్) సెక్యూరిటీ కె.శ్రీనివాస రావు కార్పొరేట్ ఏరియా సిఈఆర్ క్లబ్ నందు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో గత 2 రోజులగా జరుగుతున్న కంపనీ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిఎం(సెక్యూరిటీ) కే.శ్రీనివాస రావు గారు పాల్గొని విజేతలైన క్రీడాకారులను మరియు టీమ్ మేనేజర్లను అభినంధించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జిఎం(సెక్యూరిటీ) కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది క్రీడలను డిపార్ట్మెంట్, ఏరియా మరియు కంపనీ స్థాయి గా నిర్వహించి అనంతరం కోల్ ఇండియా స్థాయి కి క్రీడకారులను ఎంపిక చేస్తున్నది. ఎటువంటి ఖర్చుకు వెనెకడకుండా మన ప్రియతమ సి-ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించారని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తి తో సమానముగా స్వీకరించాలని, ఓటమి చెందిన టీములు మరింత పట్టుదలతో కృషి చేసి రాబోయే టోర్నమెంట్లలో విజేతలుగా నిలవాలని కోరారు. ఈ క్రీడలు మానసికముగా ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు కోల్ ఇండియా స్థాయి లో నే కాకుండా జాతీయముగా మరియు అంతర్జాతీయముగా నిర్వహించే పోటీలలో కూడా పాల్గొని మరిన్ని పథకాలను సాధించాలని అన్నారు. సీనియర్ క్రీడాకారులు ఈ క్రీడలలో యువ ఉద్యోగులు కూడా పాల్గొనే లాగా వారిని ఉత్తేజపరచాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రీడలకు పెద్దపీట వేస్తున్నది అని క్రీడాకారులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని గొప్ప క్రీడాకారులు గా ఎదగాలని కోరారు. ఈ పోటీలలో పవర్ లిఫ్టింగ్ లో మాన్విత, కార్పొరేట్ స్ట్రాంగ్ ఉమెన్ గా మరియు ఎస్.శ్రీనివాస రెడ్డి, కేటికే6 ఇంక్లెయిన్, భూపాలపల్లి ఏరియా స్ట్రాంగ్ మెన్ గా ఎంపిక అయ్యారు. బెస్ట్ లిఫ్టర్ గా కే.అనిల్ కుమార్, మణుగూరు , బాడీ బిల్డింగ్ లో రామ కృష్ణ, కేజిఎం/కార్పొరేట్ మిస్టర్ సింగరేణి గా ఎంపిక అయ్యారు. విజేతలకు ముఖ్య అతిధి జిఎం(సెక్యూరిటీ) కే.శ్రీనివాస రావు మరియు విశిష్ట అతిధులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలలో విజయం సాదించిన క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయి లో జరిగే బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిఎం(సెక్యూరిటీ) కే.శ్రీనివాస రావు గారితో పాటు డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, సీనియర్ పిఓ - స్పోర్ట్స్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ ఏవి.రమేష్ మరియు 11 ఏరియా ల నుండి వచ్చిన స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దోపిడి విముక్తికి ఎర్రజెండా పోరాటాలే ప్రత్యామ్నాయం

### రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే బిజెపికి పుట్టగతులుండవు

### మెడికల్ కళాశాలకు రైతాంగ సాయుధ పోరాట యోధులు మద్దికాయల ఓంకార్ పేరు పెట్టాలి

### అమరవీరులను స్మరిస్తూ ఎంసిపిఐ(యు) కాగడాల ప్రదర్శన



నర్సంపేట(గౌతమ్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికి, దోపిడి విముక్తికి ఎర్రజెండా పోరాటాలే ఏకైక ప్రత్యామ్నాయమని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర




కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) - ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరిస్తూ కాగడాలు కొవ్వొత్తులతో నర్సంపేట పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సుమారు అయిదు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా జరిగిందని ఈ క్రమంలో అప్పటి నెహ్రూ ప్రభుత్వం నైజాం రజాకార్లకు అండగా నిలిచి ప్రజా ఉద్యమకారులపై నిరంకుశంగా కాల్పులు జరుపుతూ అణచివేత చర్యలకు పాల్పడి వేలాదిమంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారని చివరకు ప్రజా తిరుగుబాటుకు నైజాం నవాబు తలవంచకు తప్ప లేదన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు కొన్ని ప్రజా అనుకూల చట్టాలు సాధించుకున్నారని తెలిపారు. ఇలాంటి ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రైతాంగ పోరాటాన్ని వక్రీకరించి మతాన్ని అంటగట్టడం బిజెపికే చెల్లిందన్నారు. నేటి పాలకుల సైతం నైజాం నవాబు వలె పాలన కొనసాగిస్తూ ప్రజలకు చెందాల్సిన సంపదను దోపిడిదారులైన పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ విధానాల రూపొందిస్తున్నారని ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే శ్రామిక వర్గ హక్కులను హరించి పోరాడితే అణచివేసేందుకు చట్టాలను మారుస్తున్నారని మన ప్రాంతాన్ని మనమే పాలించుకున్న నేటికీ నిలువ నీడలేని పేదలు 40 శాతంగా ఉన్నారని వివిధ రకాల భూములన్ని అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకునే పాలకూడే లేడని ఇలాంటి పరిస్థితుల్లో నాటి తెలంగాణ రైతంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ మార్క్సిస్టు యోధుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ త్యాగనిరతి ఎంతో ఆదర్శనీయమని అలాంటి నాయకుని ఆదర్శాన్ని గుర్తించడంలో పాలకవర్గాలు వివక్షత పాటించడం సరైనది కాదని తక్షణమే నర్సంపేటలో నిర్మించిన మెడికల్ కళాశాలకు ఆ మహనీయుని పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం కలకొట్ల యాదగిరి జన్ను రమేష్ డివిజన్ నాయకులు హనుమాన్ల రమేష్ గజవెల్లి జగపతి రవి జన్ను జమున గడ్డం స్వరూప తదితలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌడులకు తాటి,ఈత ఉత్పత్తులతో లాభం

### మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): గౌడ కులస్తులకు తాటి, ఈత ఉత్పత్తులతో లాభాలు గడించేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ నెక్లేస్ రోడ్ లో గల ఫామ్ ప్రోడక్ట్ యూనిట్ ను గౌడ సంఘాల సభ్యులతో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటి, ఈత ఆకులు, కొమ్మలతో ఇంటిలో ఉపయోగించే వస్తువులు, పిల్లల ఆట బొమ్మలు రంగు, రంగులతో తయారు చేయడం జరిగిందన్నారు. ఆబకారి, బీసీ సంక్షేమ శాఖ ల ఆధ్వర్యంలో నెక్లేస్ రోడ్ లోని నీరా కేఫ్ మొదట పైలట్ ప్రాజెక్ట్ గా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇదే మాదిరిగా ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని చెప్పి ఆరు నెలలైన ఆచరణ లోకి తీసురాలేదని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్కతా లో మాదిరిగా తాటి పండ్లను సాదారణ మార్కెట్ లలో అమ్మకాలు చేపట్టాలన్నారు. తాటి పండ్ల గుజ్జు (జిగురు ) తో స్వీట్ తయారు చేయాలని, అలాంటి శిక్షణ గౌడ కులస్తులకు ఇవ్వాలని సూచించారు. 7 కోట్ల నిధులు కేటాయించి పనులు పూర్తయినా నందనం లోని నీరా ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించి వినియోగం లోకి తీసురావాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత ఉత్పత్తులతో వస్తువుల తయారీ కోసం శిక్షణ ఇచ్చి, ప్రతి జిల్లా కేంద్రం లో ఫామ్ ప్రొడక్ట్స్ తో పాటు, నీరా కేంద్రాలను ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు ఉపాధి కల్పించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సినీ నటి, నిర్మాత, దర్శకురాలు బత్తిని కీర్తిలత గౌడ్, ములుగు జిల్లా సాధన సమితి చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్, గౌడ సంఘం నాయకులు గట్టు రమేష్ గౌడ్, పట్టాపురం ఏకాంతం గౌడ్, జనగాం వెంకట్ గౌడ్, శ్రీపతి ప్రభాకర్ గౌడ్, శ్రీ పతి గోపి గౌడ్, నీరా సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకి అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల ప్రారంభం

### : ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి.

### ప్రారంభానికిఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట(గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా నర్సంపేటలోని పాకాల రోడ్డు లో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను బుధవారం ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి , కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి





రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ,ఎంపీ కడియం కావ్య మరియు ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులుగా రానున్నారని తెలిపారు. 50 మంది వైద్య విద్యార్థులకు సరిపడే విధంగా ప్రొఫెసర్లను ఇతర సిబ్బంది నియమించడం జరిగిందని, జిల్లా ఆసుపత్రికి అనుగుణంగా పరికరాలు వైద్యులను నియమించడం దాదాపు పూర్తయిందని అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఎనిమిది నూతన కళాశాలలు వైద్యశాలలో నర్సంపేట ఆసుపత్రికి కళాశాలకు మాత్రమే అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పూర్తి అయినట్లు పేర్కొంటూ ఈ విజయవంతం చేయాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయబోయే ఇందిరా మహిళ శక్తి కాంటీన్ ను కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో కలెక్టర్, ఎమ్మెల్యే లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ఆర్డీవో కృష్ణవేణి,డీసీపీ రవీందర్, డిఎంఅండ్ హెచ్ఓ వెంకటరమణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదనరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, డాక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన గూటికి బాలినేని..! నేడు పవన్ కల్యాణ్‌తో భేటీ



**అమరావతి,:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి అడుగులు జనసేన పార్టీ వైపు పడుతున్నాయి.. ఇప్పటికే తన రాజీనామా లేఖలో పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పంపిన బాలినేని.. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు.. ఇక, జనసేన పార్టీ నేతలతో టచ్‌లోకి వెళ్లారట బాలినేని.. రేపు విజయవాడలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ కానున్నారట బాలినేని.. నిన్న జనసేన కీలక నేత నాగబాబుతో మంతనాలు కూడా జరిపారని తెలుస్తోంది.. గత కొద్దిరోజులుగా వైఎస్ జగన్ పై తీవ్ర అసంతృప్తిగా ఉన్న బాలినేని.. పార్టీలో తనకు ప్రాధాన్యత తగ్గిపోయిందన్న అభిప్రాయంతో ఉన్నారట.. అందులో భాగంగానే ఇప్పటికే తన రాజీనామా లేఖను వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు పంపిన బాలినేని.. అయితే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అనంతరం జనసేనలో ఎప్పుడు చేరతారనే అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.. వైఎస్ కుటుంబంతో మంచి అనుబంధం.. బంధుత్వం ఉన్న నేత బాలినేని శ్రీనివాస్ రెడ్డి.. కొద్ది రోజులుగా అధిష్టానంపై అసంతృప్తితో ఉన్నారు.. ఐదు సార్లు ఒంగోలు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని.. సీనియర్ రాజకీయ నేతగా ఉన్నారు.. 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు.. అయితే, 2019లో మళ్లీ గెలిచి వైసీపీ ప్రభుత్వం తొలి రెండున్నరేళ్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.. ఇక, మంత్రి పదవి నుంచి తొలగించడంతో తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు బాలినేని.. మరోవైపు, గత ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ టికెట్ విషయంలోనూ వైఎస్ జగన్ నిర్ణయాన్ని వ్యతిరేకించి వార్తల్లో ఎక్కారు.. ఎన్నికలకు ముందు నుంచే బాలినేని.. అసంతృప్తితో ఉన్నారనే చర్చ సాగినా.. ఇప్పుడు కూడా తన ప్రాధాన్యత దక్కడంలేదంటూ ఆయన వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. ఇక, రాజీనామా లేఖలో సంచల విషయాలు రాసుకొచ్చారు బాలినే.. కొన్ని కారణాల రీత్యా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరియు పార్టీ సభ్యత్వానికి రాజీనా చేస్తున్నాను.. రాష్ట్ర ప్రగతి పథంలో వెళ్తే ఖచ్చితంగా రాజకీయాలకు అతీతంగా అభినందిస్తాను.. కారణం అంతిమంగా ప్రజాశ్రేయస్సే రాజకీయాలకు కొలమానం కదా? అని ప్రశ్నించారు.. విలువలను నమ్ముకొనే దాదాపు ఐదు సార్లు ప్రజాప్రతినిధిగా, రెండు సార్లు మంత్రిగా పనిచేశాను అన్న తృప్తి. కొంత గర్వం కూడా ఉందన్న ఆయన.. రాజకీయాలు వేరు, బంధుత్వాలు వేరు.. వైఎస్ఆర్ కుటుంబానికి సన్నిహితుడిని అయినా.. ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డిని రాజకీయ నిర్ణయాలు సరిగా లేనప్పుడు ఖచ్చితంగా అడ్డుకొన్నాను అని స్పష్టం చేశారు.. ఎలాంటి మోహమాటాలకు నేనే పోలేదు.. అంతిమంగా ప్రజా తీర్పును ఎవరైనా హుందాగా తీసుకోవాల్సిందే.. నేను ప్రజా నాయకుడిని. ప్రజల తీర్పే నాకు శిరోధార్యం.. రాజకీయాల్లో భాష గౌరంగా హుందాగా ఉండాలని నమ్మే నిఖార్సైన రాజకీయం నేను చేశాను అంటూ తన రాజీనామా లేఖలో పేర్కొనడంతో.. వైసీపీలో జరుగుతోన్న పరిణామాలను ఆయన తప్పుబట్టారు.

## మోడీ, షాకి మాత్రమే ఇబ్బంది..
## జమిలి ఎన్నికలపై స్పందించిన ఒవైసీ



హైదరాబాద్: 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' ప్రతిపాదనకు మోడీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ తన నివేదికను రాష్ట్రపతికి సమర్పించింది. రెండు దశల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఈ కమిటీ సూచించింది. ఈ కమిటీ నివేదికను కేబినెట్ బుధవారం ఆమోదించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' అంశంపై పలువురు విపక్ష నేతలు ఇది ఆచరణాత్మకం కాదని అన్నారు. కొందరు నేతలు దీనిపై సానుకూలంగా స్పందించారు. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత కాంగ్రెస్‌తోపాటు పలు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలు దీన్ని అంగీకరించబోరని అన్నారు. ఎన్నికల సమస్యలు సృష్టించి ప్రజలను మళ్లిస్తున్నారని ఆరోపించారు. 'ఒక దేశం-ఒకే ఎన్నికలు' ఆచరణాత్మకం కాదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఎంపీ ఇలా రాసుకొచ్చారు. "దేశంలోని ఫెడరలిజాన్ని నాశనం చేయడంతోపాటు ప్రజాస్వామ్యాన్ని రాజీ పడేలా చేయడం వల్లే తాను ఒకే దేశం-ఒకే ఎన్నికలను వ్యతిరేకిస్తున్నానని అన్నారు. బహుళ ఎన్నికలు మోడీ, షాలకు తప్ప ఎవరికీ ఇబ్బంది కాదు. మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉన్నందున ఇలా చేస్తున్నారు. సక్రమంగా, ఎప్పటికప్పుడు ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజాస్వామ్య జవాబుదారీతనం కూడా మెరుగుపడుతుంది." అని రాసుకొచ్చారు.

## 2028 నాటికి భారత అంతరిక్ష కేంద్రం!



**న్యూఢిల్లీ,:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2028 నాటికి భారతదేశపు మొట్టమొదటి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ప్రారంభించనుంది. ఈ మేరుక ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ గతంలో కూడా వెల్లడించారు. భారతీయ విజ్ఞాన సమ్మేళన్‌లో పాల్గొన్న ఆయన ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఇస్రోకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఇందులో చంద్రయాన్-4, వీనస్ మిషన్, ఇండియన్ స్పేస్ స్టేషన్, తదుపరి తరం ప్రయోగ వాహనాలను అభివృద్ధి చేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. ఇస్రో ఇప్పటికే చంద్రుడిపైకి మూడు మిషన్లను పంపింది. చంద్రయాన్ 3 చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్, రోవర్‌ను విజయవంతంగా దింపింది. దీంతో పాటు వీనస్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత ఇస్రో వీటికి సంబంధించిన పనులను ప్రారంభించనుంది. ఇదిలా ఉండగా.. సోమనాథ్ గతంలో మాట్లాడుతూ.. "ప్రస్తుతమున్న లాంఛర్ సామర్థ్యాలతోనే 2028 కల్లా మన దేశ తొలి అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని భావిస్తున్నాం. ఇతర దేశాలు, సంస్థలు ప్రయోగాలు నిర్వహించేందుకు వీలుగా దాన్ని ప్రయోగశాలగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం." అని పేర్కొన్నారు. ఆర్థిక కార్యకలాపాలకు అంతరిక్ష కేంద్రం దోహదపడేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అంతరిక్షంలో రెండు స్పేస్ స్టేషన్లు ఉన్నాయి. మొదటిది అమెరికా నేతృత్వంలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం. ప్రపంచంలోని శాస్త్రవేత్తలందరూ ఇక్కడికి వచ్చి పరిశోధనలు చేస్తున్నారు. రెండవ స్టేషన్ చైనాకు చెందిన చెందినది. త్వరలో భారత్ కి కూడా అంతరిక్ష కేంద్రం ఉంటుంది.

## ముఖ్యమంత్రి సహాయనిధికి కుమారి ఆంటీ విరాళం.. ఎంతంటే..!



హైదరాబాద్: ఇటీవల భారీ వర్షాల బీభత్సానికి తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురైన విషయం తెలిసిందే. అయితే.. ముంపు బాధితులను ఆదుకోవడానికి తమకు తోచినంత ముఖ్యమంత్రి సహాయనిధికి విరివిగా విరాళాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కుమారి అంటీ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50వేలు విరాళం అందజేశారు. కుమారీ ఆంటీ తన కుమార్తెతో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి రూ.50 వేల చెక్కును అందజేశారు. ఇదిలా ఉంటే.. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.20లక్షలు విరాళం అందజేసింది టెక్నో పెయింట్స్ సంస్థ. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ ఆకునూరి శ్రీనివాస్ రెడ్డి, సీవీఎల్ఎన్ మూర్తి, అనిల్ కొండోత్ కలిసి చెక్ అందజేశారు. నిన్న టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సీఎం సహాయనిధికి రూ.50 లక్షల విరాళం అందించారు. అంతేకాకుండా, చిరంజీవి తన కుమారుడు, నటుడు రామ్ చరణ్ తరపున మరో రూ.50 లక్షలను కూడా అందజేశారు. ఇదే కాకుండా.. నటుడు అలీ సీఎం సహాయనిధికి రూ. 3 లక్షలు విరాళంగా అందజేశారు.

## 'డిజీ' లాకర్‌తో సర్టిఫికెట్లు భద్రం

డిసెంబర్ నాటికి అప్‌లోడ్ పూర్తిచేయాలని యూజీసీ నిర్ణయం

యూనివర్సిటీలకు ఇప్పటికే మార్గదర్శకాలు జారీ

విశ్వవిద్యాలయాల్లో పైలెట్ ప్రాజెక్టులు షురూ




హైదరాబాద్: ఇంటర్వ్యూకి వెళ్లే విద్యార్థి చేతిలో ఫైల్...అందులో విద్యాభ్యాసానికి చెందిన అన్ని సర్టిఫికెట్లు... అవన్నీ ఆర్డర్‌లో ఉన్నాయా లేదా? అని ముఖంలో కంగారు... అయితే.. ఇప్పటివరకూ ఉన్న పరిస్థితి ఏఐ సాంకేతికతతో మారబోతోందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చెబుతోంది. మౌస్ క్లిక్‌తో క్లౌడ్‌కు కనెక్ట్ అవ్వడం... టెన్త్ దగ్గర్నుంచీ పీహెచ్‌డీ దాకా డిజిటల్‌గా చూసే విధానానికి నాంది పలుకుతోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 'డీజీ'లాకర్‌ను అందుబాటులోకి తేవాలని అన్ని యూనివర్సిటీలను యూజీసీ ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా మన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నీ ఇప్పటికే రంగంలోకి దిగాయి. పరీక్షల విభాగం సమన్వయంతో పైలెట్ ప్రాజెక్టులను మొదలు పెట్టాయి. ఇందులోని సవాళ్లను పరిశీలించిన తర్వాత మరికొన్ని నెలల్లో పూర్తిస్థాయిలో డిజీ లాకర్స్‌ను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నాయి.

### ఎందుకీ లాకర్స్?

దీనిద్వారా విద్యార్థి సర్టిఫికెట్లన్నీ డిజిటల్‌గా పొందే వీలుంది. దీనివల్ల సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా తేలికగా క్లౌడ్ ద్వారా సర్టిఫికెట్ల ధ్రువీకరణ చేయొచ్చు. నకిలీ సర్టిఫికెట్లు ఉండే అవకాశమే ఉండదు. విద్యార్థికి టెన్త్ క్లాస్ నుంచే ఒక యూనిక్ ఐడీ కోడ్ ఇస్తారు. దీనిద్వారా క్లౌడ్‌కు లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. అందులో పూర్తి సమాచారం అందిస్తారు. అక్కడినుంచి టెన్త్, ఇంటర్ బోర్డులు, యూనివర్సిటీలు సంబంధిత ఐడీకీ సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేస్తాయి. డీజీ లాకర్ వ్యవస్థ కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ ఆధీనంలో, పూర్తి సురక్షితంగా ఉంటుంది. దీంతో సర్టిఫికెట్లు దెబ్బతిన్నాయని, పోయాయని ఆందోళన పడాల్సిన అవసరమే ఉండదు. విదేశీలకు వెళ్లినా కేవలం యూఆర్ఎల్ లింక్ ద్వారా సర్టిఫికెట్లను పొందే వెసులుబాటు ఉంటుంది. ప్రస్తుతం 2024 పాస్ అవుట్ విద్యార్థుల సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత పదేళ్లలోపు చదివిన విద్యార్థుల సర్టిఫికెట్లు కూడా అందుబాటులోకి తేవడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి అయ్యే మొత్తం ఖర్చు కూడా యూజీసీ భరిస్తుందని వర్సిటీ అధికారులు తెలిపారు.

### ప్రాక్టికల్‌గా ఎన్నో సవాళ్లు..

డిజీ లాకర్ వ్యవస్థను అందుబాటులోకి తేవడానికి ప్రాక్టికల్‌గా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నట్టు యూనివర్సిటీ అధికారులు చెబుతున్నారు. విద్యార్థుల ఆధార్ నంబర్‌ను దీనికి అనుసంధానం చేయాల్సి ఉంటుంది. అయితే, ఆధార్‌కు ఏ ఫోన్ నెంబర్ ఇచ్చారో... దాన్నే లాకర్‌కు ఇవ్వాలి. కానీ విద్యార్థుల్లో చాలామంది తరచూ ఫోన్ నెంబర్లు మారుస్తున్నారు. దీనివల్ల సమస్యలు వస్తున్నాయని జేఎన్‌టీయూహెచ్ పరీక్షల విభాగం అధికారి సాహూ తెలిపారు. మరోవైపు టెన్త్, ఇంటర్ బోర్డులతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని, దీనికి ప్రత్యేక యంత్రాంగం ఇప్పటివరకూ లేదని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఉన్నత విద్యా మండలి నేతృత్వంలో జరిగే దోస్త్ డేటాను కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

### డిజీ లాకర్ ఎలా పనిచేస్తుంది?

విద్యార్థి అన్ని సర్టిఫికెట్లు ఒక క్లౌడ్ ద్వారా నిక్షిప్తం చేస్తారు. విద్యార్థి డీజీ లాకర్ యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటాడు. డీజీ లాకర్ విభాగం ఇచ్చే లాగిన్ పాస్‌వర్డ్‌ను మార్చుకుని భద్రపర్చుకుంటాడు. అవసరమైన సర్టిఫికెట్లను తను ఇంటర్వ్యూ లేదా అడ్మిషన్ పొందే సంస్థలకు మౌస్‌క్లిక్ లింక్ ద్వారా పంపుకోవచ్చు. యాక్సెస్ ఇవ్వడం ద్వారా ఆయా సంస్థలు సర్టిఫికెట్లన్నీ ఆన్‌లైన్‌లోనే తనిఖీలు నిర్వహిస్తాయి.

### ఒక విభాగాన్ని పరిశీలిస్తున్నాం

డిజీ లాకర్‌కు విద్యార్థుల డేటాను డిసెంబర్ నాటికి అప్‌లోడ్ చేయమని యూజీసీ తెలిపింది. ఇందులో భాగంగా పరీక్షల విభాగం సమన్వయంతో పైలెట్ ప్రాజెక్టు మొదలు పెట్టాం. ఎదురయ్యే సవాళ్లను పరిశీలిస్తున్నాం. విద్యార్థులకు ఇది ఉపయుక్తమైన ప్రాజెక్టు. అయితే, తొలి దశలో అనేక సమస్యలను అధిగమించాల్సి వస్తోంది. - డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి (రెక్టార్, జేఎన్‌టీయూహెచ్)

### తొలుత పీజీ విద్యార్థుల సమాచారం

డిజీ లాకర్ పరిధిలో తొలి విడతగా పీజీ విద్యార్థుల సమాచారం తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇందులో ఎదురయ్యే ఇబ్బందులను పరిశీలించి తర్వాత దశకు వెళ్తాం. విద్యార్థుల సర్టిఫికెట్లు సురక్షితంగా, తేలికగా పొందేందుకు డీజీ లాకర్ తోడ్పడుతుంది.

## హైదరాబాద్‌లో ఇక ఎలక్ట్రిక్ బస్సులే!

2,700 బస్సుల కోసం మూడు కంపెనీలతో ఆర్టీసీ చర్చలు

జీసీసీ పద్ధతిలో నిర్వహణ బాధ్యతలు

కి.మీ. అద్దె రూ.60గా ఉండే అవకాశం

దశలవారీగా ఏడాదిన్నరలో బస్సులు సమకూరే వీలు




హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో డీజిల్ బస్సులు లేకుండా పూర్తిగా బ్యాటరీ బస్సులే నడిపేలా ఆర్టీసీ కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం 2,700 ఎలక్ట్రిక్ బస్సులు సమకూర్చుకునేందుకు, దేశంలోనే ప్రధాన బ్యాటరీ బస్సు తయారీ సంస్థలతో చర్చలు మొదలుపెట్టింది. మూడు కంపెనీలను సంప్రదించిన ఆర్టీసీ అధికారులు, వాటికి నిర్వహణ బాధ్యతలు అప్పగించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు బ్యాటరీ బస్సుల నిర్వహణను.. ఒక్కో దఫాలో ఒక్కో కంపెనీకి అప్పగిస్తూ వస్తున్నారు. ఇప్పుడు ఒకేసారి పెద్దసంఖ్యలో బస్సులు సమకూర్చుకోవాల్సి ఉన్నందున, ఒకే కంపెనీకి కాకుండా మూడు కంపెనీలకు బాధ్యత అప్పగించాలని భావిస్తున్నారు.

### గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ మోడల్‌తో..

ప్రస్తుతం హైదరాబాద్‌లో దాదాపు 2,700 బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో ఎలక్ట్రిక్ బస్సులు వందలోపే ఉన్నాయి. మిగతా అన్నీ డీజిల్ బస్సులే. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని మొత్తం బ్యాటరీ బస్సులనే వాడాలని ఇటీవల జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్టీసీని ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు ప్రారంభించారు. అయితే ఒక్కో బస్సు ధర రూ.1.85 కోట్లు ఉన్నందున, 2,700 బ్యాటరీ బస్సులను సంస్థ సొంతంగా కొనడం దాదాపు అసాధ్యం. దీంతో గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) పద్ధతిలో ప్రైవేటు సంస్థల నుంచి అద్దెకు తీసుకోవాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఒలెక్ట్రా, జేబీఎం కంపెనీల నుంచి కొన్నింటిని జీసీసీ పద్ధతిలో నిర్వహిస్తోంది. ఇటీవలే జేబీఎం నుంచి తీసుకున్న బస్సులకు ఒక కిలోమీటరుకు ఆర్టీసీ రూ.57.90 చొప్పున అద్దె చెల్లిస్తోంది. ఇప్పుడు కొత్తగా తీసుకునే బస్సులకు ఈ మొత్తం రూ.60 దాటే అవకాశం ఉంది. ఈ పద్ధతిలో తీసుకునే బస్సుల్లో ఆ కంపెనీలే డ్రైవర్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కండక్టర్లను మాత్రం ఆర్టీసీ ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం నిర్వహిస్తున్న బస్సుల్లో కండక్టర్ల ఖర్చు కిలోమీటరుకు రూ.18 ఉంటోంది. రూ. 60 అద్దె అనుకున్నా.. కండక్టర్ల ఖర్చుతో కలుపుకొంటే ఆ మొత్తం రూ.78 వరకు చేరుతుంది. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగిన విషయం తెలిసింది. ప్రస్తుతం ఆక్యుపెన్సీ రేషియో 100 శాతాన్ని దాటింది. ఈపీకే (కి.మీ.కు ఆదాయం) రూ.90గా ఉంటోంది. కండక్టర్ల వేతనం ప్లస్ బస్సుల అద్దె కలిపి రూ.78 కాగా.. ఈపీకే రూ.90గా ఉండటంతో ఆర్టీసీకి మార్జిన్ కి.మీ.కు రూ.12 వరకు ఉంటుంది. ఇందులో నిర్వహణ ఖర్చులు సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఇది ఆర్టీసీకి పెద్ద నష్టం కాబోదని అధికారులు భావిస్తున్నారు.

### 3 వేలు దాటనున్న బ్యాటరీ బస్సులు..

హైదరాబాద్‌లో నడిపేందుకు వీలుగా ఆర్టీసీ ఇప్పటికే ఐదొందల బ్యాటరీ బస్సులకు ఆర్డరిచ్చింది. దశలవారీగా అవి సమకూరనున్నాయి. ఇప్పుడు మరో 2,700 బస్సులకు కొత్తగా ఆర్డరిస్తే.. మొత్తం ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య 3 వేలను మించనుంది. దశలవారీగా మరో ఏడాదిన్నరలో అవి అందే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## సూక్ష్మ సేద్యం అమల్లో ఏపీకి ఆరో స్థానం

గత ఐదేళ్లలో రాష్ట్రంలో 3.09 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం విస్తరణ

తద్వారా 2,73,888 మంది అన్నదాతలకు ప్రయోజనం

రైతులకు డ్రిప్ పరికరాలు కూడా ఇవ్వలేదని ఇన్నాళ్లూ టీడీపీ ప్రచారం

అదంతా అవాస్తవమేనని స్పష్టం చేస్తోన్న కేంద్ర గణాంకాలు



అమరావతి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులకు సూక్ష్మ సేద్యం పరికరాలు కూడా ఇవ్వలేదని టీడీపీ నేతలు చేస్తోన్న ప్రచారంలో వాస్తవం లేదని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించిన గణాంకాల ద్వారా స్పష్టమైంది. గత ఐదేళ్లలో సూక్ష్మ సేద్యం అమల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆరో స్థానంలో నిలిచింది. గత ఐదేళ్లలో ఏపీ ప్రభుత్వం 3.09 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యాన్ని విస్తరించినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. తద్వారా ఏపీలో ఐదేళ్లలో 2,73,888 మంది రైతులకు ప్రయోజనం చేకూర్చినట్లు వివరించింది. సూక్ష్మ సేద్యం కింద డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలతో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని వెల్లడించింది. ఈ పథకంపై నీతి ఆయోగ్ అధ్యయనం నిర్వహించిందని, జాతీయ ప్రాధాన్యతలను సాధించడంలో ఈ పథకం కీలకమని పేర్కొందని కేంద్ర మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ పథకం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరిచి, పంట ఉత్పాదనను, ఉత్పత్తిని పెంచుకుని, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు రైతుల ఆదాయం పెరుగుతుందని నీతి ఆయోగ్ ప్రశంసించినట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ తెలిపింది. సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ ఇన్ అగ్రికల్చర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (అహ్మదాబాద్) ద్వారా 2023లో ఏపీతో సహా దేశంలోని 6 రాష్ట్రాల్లో అధ్యయనం చేసినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖ తెలిపింది. నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసం మైక్రో ఇరిగేషన్ కవరేజీపై అధ్యయనం చేసిందని పేర్కొంది. ఈ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయడానికి సిఫార్సులు చేసిందని తెలిపింది. నీటి కొరత, నీటి ఒత్తిడి, క్లిష్టమైన పరిస్థితుల్లో మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. తద్వారా భూగర్భ నీటిని సంరక్షించడానికి సూక్ష్మ సేద్యాన్ని మరింత ఎక్కువ విస్తీర్ణంలో విస్తరించే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొంది. గత ఐదేళ్లలో (2019-20 నుంచి 2023-24) సూక్ష్మ సేద్యంలో కర్ణాటక 13.30 లక్షల హెక్టార్లలో తొలి స్థానంలో ఉండగా ఆ తరువాత తమిళనాడు 7.79 లక్షల హెక్టార్లు, రాజస్థాన్ 6.16 లక్షల హెక్టార్లు, ఒడిశా 5.91 లక్షల హెక్టార్లు, గుజరాత్ 5.24 లక్షల హెక్టార్లు, ఆంధ్రప్రదేశ్ 3.09 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం విస్తరించినట్లు వివరించింది.

## చంద్రయాన్-4తో పాటు మూడు భారీ ప్రాజెక్టులకు ఆమోదం!



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఇస్రోకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఇందులో చంద్రయాన్-4, వీనస్ మిషన్, ఇండియన్ స్పేస్ స్టేషన్, తదుపరి తరం ప్రయోగ వాహనాలను అభివృద్ధి చేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. ఇస్రో ఇప్పటికే చంద్రుడిపైకి మూడు మిషన్లను పంపింది. చంద్రయాన్ 3 చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్, రోవర్‌ను విజయవంతంగా దింపింది. దీంతో పాటు వీనస్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత ఇస్రో వీటికి సంబంధించిన పనులను ప్రారంభించనుంది. ఈ ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి, పెద్దవి. చంద్రయాన్-4 ఇప్పటికే చంద్రునిపైకి మూడు మిషన్లను పంపింది. చంద్రయాన్ 3 చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్, రోవర్‌ను విజయవంతంగా దింపింది. దీంతో పాటు వీనస్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇస్రో ఇప్పటికే మార్స్ మిషన్‌పై కసరత్తు చేస్తోంది. దీనితో పాటు, గగన్‌యాన్ మిషన్‌కు కూడా ఆమోదం లభించింది. భారత్ తన వ్యోమగాములను గగన్‌యాన్ ద్వారా పంపే ప్రణాళికపై కసరత్తు చేస్తోంది. చంద్రుడిపై దిగిన తర్వాత భూమికి తిరిగి వచ్చేలా సాంకేతికతను అభివృద్ధి చేసి చంద్రయాన్-4 మిషన్ ద్వారా ప్రపంచానికి చూపించే యోచనలో ఉంది. ఇందుకోసం వీనస్ ఆర్బిటర్ మిషన్‌పై ఇస్రో కసరత్తు చేస్తోంది. వీనస్ గ్రహం గురించి అర్థం చేసుకోవడానికి ఇది చాలా సహాయపడుతుంది. భారత అంతరిక్ష కేంద్రం (బీఏఎస్) నిర్మాణానికి కూడా మోడీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం అంతరిక్షంలో రెండు స్పేస్ స్టేషన్లు ఉన్నాయి. మొదటిది అమెరికా నేతృత్వంలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం. ప్రపంచంలోని శాస్త్రవేత్తలందరూ ఇక్కడికి వచ్చి పరిశోధనలు చేస్తున్నారు. రెండవ స్టేషన్ చైనాకు చెందిన చెందినది.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు.. ఇక, తక్కువ ధరకే నాణ్యమైన మద్యం..!




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం ముగిసింది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. కొత్త లిక్కర్ పాలసీకి ఆమోదం తెలిపింది.. ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. 100లోపు నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవాలని మంత్రివర్గం నిర్ణయించింది.. రూ.99కే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మరోవైపు.. సీఎం చంద్రబాబు ప్రకటించిన వరద సాయం ప్యాకేజీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.. వచ్చే దీపావళి నాటికి మహిళలకు కానుక ఇవ్వాలనే అంశంపై కేబినెట్‌లో చర్చ జరిగింది.. ఉచిత వంట గ్యాస్ అందిద్దామా..? లేక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిద్దామా..? అనే అంశంపై మంత్రుల అభిప్రాయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లను ఇచ్చే పథకం వైపే మెజార్టీ మంత్రుల మొగ్గు చూపారట.. ఇక, బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు సీఎం చంద్రబాబు.. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి మండలి సమావేశంలో తీర్మానం చేశారు.. బీసీలకు రిజర్వేషన్లపై కేంద్రానికి సిఫార్సు చేసింది ఏపీ కేబినెట్.. దీంతో.. బీసీలకు రిజర్వేషన్ల తీర్మానంపై చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు మంత్రి సవిత.. ఇక, వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినెట్‌లో చర్చ జరిగింది.. గతేడాది ఆగస్టులోనే వాలంటీర్ల కాలపరిమితి ముగిసిందని తెలిపారు అధికారులు. కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా నాడు వాలంటీర్లతో వైఎస్ జగన్ రాజీనామా చేయించాడని పలువురు మంత్రులు గుర్తుచేశారు.. తప్పుడు విధానాలు.. దొంగ పద్ధతుల్లోనే జగన్ పాలన సాగించారని విమర్శించారు.. వాలంటీర్ల పునరుద్ధరణపై మరింత సమాచారం తీసుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

## రుణమాఫీ చేశాం..అయిన రైతుల బాధలు తప్పడం లేదు



**హైదరాబాద్, :** రుణమాఫీ చేశాం.. అయిన రైతులు బాధలు తప్పడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమస్య ఏంటంటే.. కుటుంబం అంతా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. అగ్రికల్చర్ ఇజ్ అవర్ కల్చర్ అన్నారు. కుటుంబంలో ఒకరిద్దరు వ్యవసాయం చేయండి.. మిగిలిన ఒకరిద్దరు నైపుణ్యం పెంచుకుని పరిశ్రమలు పెట్టాలని తెలిపారు. ఒకప్పుడు కృష్ణ జిల్లాల్లో ఎకరం అమ్మితే తెలంగాణలో పది ఎకరాలు వచ్చేదన్నారు. కానీ ఇప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే కృష్ణా జిల్లాలో పది ఎకరాలు వస్తుందన్నారు. చైనా తో పోటీ పడి గొప్పగా ఎదగొచ్చని తెలిపారు. ప్రభుత్వం విధివిధానాలు మీకు చెప్పాలి అని అనుకున్నామన్నారు. పశ్రమలు పెట్టీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పీవీ ప్రధాని అయ్యాకా.. సరళీకృత విధానాలు వచ్చాయన్నారు. ప్రపంచం తో పోటీపడేలా చేశారన్నారు. పీవీ తర్వాత మంథని నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు శ్రీధర్ బాబు అన్నారు. పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఇవాళ పాలసీ రెడీ చేశారన్నారు. పాలసీ లేకుండా ప్రభుత్వం నడవదన్నారు. ఇన్సెంటివ్ లు..గత ప్రభుత్వం ఇచ్చిన హామీ లు మేము చెల్లిస్తాం మని తెలిపారు. ప్రభుత్వం కంటిన్యూ ప్రాసేస్ అన్నారు. చంద్రబాబు తెచ్చిన ఐటి నీ..అంతకంటే ఎక్కువ వేగంగా వైఎస్ అభివృద్ధి చేశారు కాబట్టే.. ఇంత అభివృద్ధి చెందిందని తెలిపారు. కొవిడ్ కాలం లో మూడు వ్యాక్సిన్ లు ఇక్కడే తయార్ అయ్యాయి అన్నారు. ఐటి నీ తెచ్చింది..అభివృద్ధి చేసింది కాంగ్రెస్ అన్నారు. పరిపాలన విషయంలో మాకు ఎలాంటి భేషజాలు లీక్ అన్నారు. మంచి పని కొనసాగిస్తాం.. విఘాతం కలిగించే అంశాలు ఉంటే తొలగిస్తాం అన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్లు సంపాదిస్తున్నారు అని తెలిపారు. కానీ ఉద్యోగం కి వచ్చేసరికి.. సర్టిఫికెట్లు అక్కరకు రావడం లేదన్నారు. స్కిల్ ఎంప్లాయి రావడం లేదని పారిశ్రామిక వేత్తలు అడుగుతున్నారన్నారు. అందుకే ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ కింద్రాలు గా మార్చ బోతున్నం అన్నారు. రేపు పారిశ్రామిక వేత్తలతో ఆనంద్ మహేంద్ర సమావేశం అన్నారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ క్రియేట్ చేస్తారన్నారు. ఇందులో రాజకీయ ప్రయోజనం ఏం లేదన్నారు.

## 27 దేశాలను వణికిస్తున్న ఎక్స్ఈసీ కోవిడ్ వేరియంట్..



న్యూఢిల్లీ: కొత్త రకం కరోనా వైరస్ ఎక్స్ఈసీ వేగంగా ప్రపంచ దేశాలకు వ్యాప్తి చెందింది. అత్యంత ప్రమాదకరమైన ఎక్స్ఈసీ కోవిడ్ వేరియంట్ పట్ల అలర్టుగా ఉండాలని.. ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని సైంటిస్టులు వార్నింగ్ ఇస్తున్నారు. తొలుత జర్మనీలో కనుగొన్న ఎక్స్ఈసీ కోవిడ్ వేరియంట్ బ్రిటన్, అమెరికా, డెన్మార్క్‌తో పాటు ఇతర యూరోప్ దేశాల్లో వేగంగా విస్తరిస్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే 27 దేశాలకు వ్యాప్తి చెందిన ఎక్స్ఈసీ కరోనా వేరియంట్ కేసుల నుంచి 500 శ్యాంపిళ్ళను సేకరించి పరీక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఓమిక్రాన్ వేరియంట్‌కు సబ్‌లీనియేజ్‌గా ఉన్న ఈ కొత్త వేరియంట్‌లో కొత్త తరహా మ్యుటేషన్లు ఉన్నట్లు గుర్తించారు. గతంలో ప్రబలిన ఓమిక్రాన్ సబ్‌వేరియంట్లు కేఎస్. 1.1, కేపీ. 3.3 తరహాలో ఎక్స్ఈసీ వైరల్ వ్యాపిస్తుందని సైంటిస్టులు తెలిపారు. కాగా, పోలాండ్, నార్వే, లగ్జంబర్గ్, ఉక్రెయిన్, పోర్చుగల్, చైనా దేశాల్లో ఎక్స్ఈసీ కరోనా వేరియంట్ కేసులు నమోదు అవుతున్నాయి. ఇటీవల వచ్చిన కోవిడ్ వేరియంట్ల కంటే ఎక్స్ఈసీ వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లుగా లండన్ జెనటిక్స్ కాలేజీ ప్రొఫెసర్ ఫ్రాంకోసిస్ బల్లాక్స్ వెల్లడించారు. ఎక్స్ఈసీ కరోనా వేరియంట్ సోకిన వారిలో జ్వరం, గొంతు నొప్పి, దగ్గు, వాసన కోల్పోవడం, బరువు తగ్గిపోవడం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఓమిక్రాన్ వేరియంట్‌కు చెందినది కావడంతో వ్యాక్సిన్లు, బూస్టర్లతో రక్షణ కల్పించవచ్చని, స్వచ్ఛమైన గాలిని పీల్చాలని అమెరికా సీడీసీ వెల్లడించింది.

# రాజీనామా వ్యూహం



రాజకీయాల్లో వ్యూహ ప్రతివ్యూహాలు కీలకం. అందులోనూ ప్రత్యర్థి ఊహించని రీతిలో ఎత్తుగడలు వేయడం మరీ అవసరం. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రథసారథి అరవింద్ కేజ్రీవాల్ ఆ సంగతి ఒంట బట్టించుకున్నారు. ఇమేజ్ పడిపోతోందనుకున్న ప్రతిసారీ ఏదో ఒక ప్రకటన, వినూత్న నిర్ణయంతో మళ్ళీ పుంజుకొనే ఆయన ఈసారీ అదే పద్ధతిని అనుసరించారు. మద్యం పాలసీ కేసు వ్యవహారంలో ఢిల్లీలోని తీహార్ జైలు నుంచి విడుదలైన రెండు రోజులకే ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలంటూ తీసుకున్న అనూహ్య నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. సీఎం పదవి నుంచి వైదొలగాల్సిందిగా బీజేపీ కొన్ని నెలలుగా డిమాండ్ చేస్తున్నా కిమ్మనాస్తిగా ఉన్న కేజ్రీవాల్ ఇప్పుడే ఎందుకీ నిర్ణయం తీసుకున్నారన్నది ఆసక్తి రేపుతోంది. సీనియర్ మంత్రులు ఆతిషి, సౌరభ్ భరద్వాజ్ మొదలు కేజ్రీవాల్ సతీమణి సునీత దాకా స్వల్పకాలిక కొత్త సీఎం ఎవరవుతారనే చర్చ జరుగుతోంది. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సోమవారం సమావేశమై చర్చించగా, మంగళవారం ఉదయం కొత్తనేత ఎంపికకై శాసనసభా పక్ష సమావేశం, సాయంత్రం రాజీనామా లేఖ ఇచ్చేందుకు లెఫ్టినెంట్ గవర్నర్‌తో కేజ్రీవాల్ భేటీ జరగనుండేసరికి ఢిల్లీ రాజకీయం వేడెక్కింది. అసెంబ్లీని అసలు రద్దు చేయాలనే ఆలోచన కూడా ఉన్నా, కొన్నేళ్ళ క్రితం ఆప్ అసెంబ్లీని రద్దు చేసి, తక్షణ ఎన్నికలకు సిఫార్సు చేసినప్పుడు చెవికెక్కించుకోకుండా కేంద్రం తరువాతెప్పుడో తాపీగా ఎన్నికలు పెట్టింది. ఈసారి కూడా ఆ ప్రమాదం ఉన్నందున కేజ్రీవాల్ చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ప్రజాక్షేత్రంలో తీర్పుతో నిజాయతీ నిరూపించుకొని మళ్ళీ సీఎం కుర్చీలో కూర్చొంటానంటూ కేజ్రీవాల్ ఆదివారం చేసిన భీషణ ప్రతిజ్ఞ వెనుక బయటకు చెప్పని కారణాలు అనేకం. సీఎం కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సహా ఆప్ నేతలు పలువురు ఇప్పటికే అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయారు. అందుకే... 2011లో అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి ప్రభవించిన పార్టీ తమపై వచ్చిన ఆరోపణల్ని తిప్పికొట్టేందుకు ఎన్నికల మార్గం ఎంచుకుంటోంది. అగ్నిపరీక్షకు సిద్ధం అనడం తెలివైన ఎత్తుగడే. రాజీనామా నిర్ణయం రాజకీయ సిక్సర్ అని కొందరు విశ్లేషకులు అంటున్నది అందుకే. అవినీతి మచ్చను తుడుచుకోవడం దగ్గర నుంచి పెరుగుతున్న అధికారపక్ష వ్యతిరేకతను తగ్గించుకోవడం వరకు అనేక విధాలుగా ఈ నిర్ణయం కేజ్రీవాల్‌కు ఉపకరించవచ్చు. ప్రతిపక్ష శిబిరం వల్ల పెరిగిన బీజేపీ వ్యతిరేకత నుంచి లబ్ధి పొందనూవచ్చు. నిర్ణీత కాలవ్యవధి ప్రకారం చూసినా వచ్చే ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది గనక అయిదు నెలల ముందు రాజీనామా వల్ల కేజ్రీవాల్ వస్తే లాభమే తప్ప, పోయేదేమీ లేదు. తాజాగా బెయిలిస్తూ, సీఎం ఆఫీసుకు వెళ్ళరాదు, అధికారిక ఫైళ్ళపై సంతకాలు చేయరాదు, కేసుపై బహిరంగ ప్రకటనలు చేయరాదంటూ సుప్రీమ్ కోర్ట్ పెట్టిన కఠిన నిబంధనల రీత్యా కేజ్రీవాల్ ఎలాగూ సీఎంగా వ్యవహరించలేరు. కాబట్టి, పదవికి రాజీనామా చేస్తూ, మహారాష్ట్రతో పాటు నవంబర్‌లోనే ముందస్తు ఎన్నికలు జరపాలంటూ ఆయన పోరుబాట పట్టారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ 'ప్రతీకార రాజకీయాలు' చేస్తోందని ఆరోపిస్తూ, బాధితుడిగా తనను తాను చూపించుకోవ డానికి కూడా ఆయనకు ఇదే సరైన సమయం. ఎలాగూ ఎన్నికలు జరిగేంత వరకు ఈ కొద్ది కాలం వేరెవరో సీఎంగా ఉన్నా, చక్రం తిప్పేది కేజ్రీవాలే! కనుక బాధ లేదు. అదీ కాక, మధ్యలో కేంద్ర పాలన ఉన్న ఒక్క ఏడాది మినహా 2013 డిసెంబర్ నుంచి ఢిల్లీని ఏలుతున్నందున ఓటర్లలో వ్యతిరే కత పేరుకుంది. దాని నుంచి తప్పించుకోవడానికీ, క్షేత్రస్థాయిలో జనంతో మమేకమై ముచ్చటగా మూడోసారి పార్టీ విజయావకాశాల్ని మెరుగుపరచడానికీ ఈ రాజీనామా డ్రామా అక్కరకొస్తుంది. అయితే, ఇందులో కొన్ని రిస్కులూ లేకపోలేదు. గడచిన 20 నెలల పైచిలుకు కాలంలో ప్రధాన ఆప్ నేతలు పలువురు ఏదో ఒక అంశంలో జైలుకెళ్ళారు. మద్యం కుంభకోణం వ్యవహారం, కేంద్రం వర్సెస్ ఢిల్లీ సర్కార్ల గొడవ మధ్య పాలన పడకేసింది. ఢిల్లీలో ప్రాథమిక పౌర వసతులు కుప్పకూలాయి. ఆ మధ్య అన్యాయంగా ముంచెత్తిన వాన నీళ్ళలో చిక్కుకొని ఐఏఎస్ శిక్షణార్థులు ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అందుకు ఓ మచ్చుతునక. బడి చదువులు, ఆరోగ్య వసతులు సమూలంగా మార్చేస్తామంటూ ఆప్ అధికారంలోకి వచ్చినా, ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లో పరిస్థితి తద్విరుద్ధంగా ఉంది. వీటన్నిటి నుంచి జనం దృష్టి మరల్చడం అంత సులభమేమీ కాదు. అసెంబ్లీ రద్దు చేయకుండా నవంబర్‌లో ఎన్నికలనేవి మాటల్లోనే తప్ప చేతల్లో సాధ్యం కాదు. రద్దు చేసి అడిగినా, నవంబర్‌లోనే ఎన్నికలు పెట్టడం తప్పనిసరి కాదు. ఒకవేళ నవంబర్‌లోనే ఎన్నికలొస్తే ఆప్‌కు సమయం సరిపోతుందా అన్నదీ ప్రశ్నార్థకమే. ఎన్నికలు జాప్యమైతే అనేక ఇతర రాష్ట్రాల్లోని పార్టీలలో లాగే కొత్త సీఎంతో ఆప్‌లో అసమ్మతి పెరిగే ప్రమాదమూ లేకపోలేదు. ఆప్ ఇప్పుడు కీలకమైన కూడలిలో ఉంది. ఢిల్లీ, ఆ తర్వాత పంజాబ్‌లలో సత్తా చాటినా, ఇతర రాష్ట్రాలకు విస్తరించడంలో విఫలమైంది. ఇప్పుడు ఢిల్లీలోనే అగ్నిపరీక్షను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇప్పటికే విలాసవంతమైన సీఎం అధికారిక నివాసం, అమలు కాని పథకాలతో జనంలో పలచనైన కేజ్రీవాల్ ప్రతిష్ఠను కూడగట్టుకోవడం కష్టమే. పైగా కేంద్ర, రాష్ట్ర సర్కార్ల మధ్య పెనుగులాటలో ప్రజలు బాధితులవుతున్నారు. కుంటుబడ్డ పాలనతో కష్టాలు చవిచూస్తున్నారు. కేజ్రీవాల్ అవినీతి పరుడా, కాదా అన్నది తేల్చాల్సింది కోర్టు కాగా ప్రజాకోర్టులో నిజాయతీ సర్టిఫికెట్ తెచ్చుకుంటానని ఆయన చెప్పడం నాటకీయంగా బాగుంటుందే కానీ, నికరంగా ప్రజలకు ఒరిగేది శూన్యం. మరి ప్రతి సంక్షోభాన్నీ అవకాశంగా మార్చుకుంటారని పేరున్న కేజ్రీవాల్ వ్యూహం ఏ మేరకు ఫలిస్తుందో?

# నిజమాడితే నేరమా!



'వాస్తవాలు మొండిఘటాలు. అవి ఓ పట్టాన లొంగవు. గణాంకాలు అలా కాదు... అవి ఎటువంచితే అటు వంగుతాయి' అంటాడు విఖ్యాత రచయిత మార్క్ ట్వైన్. పాలకులు గణాంకాలను ఇష్టానుసారం మార్చితే... నిజాలకు మసిపూస్తే ప్రమాదం. అయితే ఏ దేశంలోనైనా జరిగేది అదే అంటారు నిరాశా వాదులు. ఆ మాటెలా వున్నా కేంద్ర ప్రభుత్వం ప్రణబ్ సేన్ ఆధ్వర్యంలోని గణాంకాల స్థాయీ సంఘాన్ని ఇటీవల రద్దు చేసిన తీరు వాంఛనీయం కాదు. ఎన్ని విమర్శలున్నా, లోపాలున్నా గణాంకాలు పాలనా నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయి. ప్రభుత్వాలు ప్రకటించే ఏ పథకానికైనా, రూపొందించే ఏ విధానానికైనా గణాంకాలే ప్రాతిపదిక. వివిధ మంత్రిత్వ శాఖలు నిర్వహించే సర్వేల ప్రక్రియ ఎలావుండాలో, పరిశోధనకు వేటిని పరిగణనలోకి తీసుకోవాలో, దాని నమూనా ఏ విధంగా ఉండాలో కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు సిఫార్సులు చేయటం గణాంకాల కమిటీ ప్రాథమిక విధి. దీంతోపాటు వివిధ మంత్రిత్వ శాఖలు గణాంకాల మంత్రిత్వ శాఖకు సమర్పించే సర్వే నివేదికల తీరుతెన్నులెలా వున్నాయో నిశితంగా పరిశీలించి, సందేహాలు నివృత్తి చేసుకుని ఆ ఫలితాలను ప్రకటించటం కూడా కమిటీ పనే. దేశంలోనే తొలిసారి 2019లో కేంద్రం 14 మందితో ఈ కమిటీని నియమించినప్పుడు అందరూసంతోషించారు. నిరుడు ఆ కమిటీ పరిధిని విస్తరించారు కూడా. కానీ దాన్ని కాస్తా మొన్నీమధ్య రద్దు చేశారు. జాతీయ నమూనా సర్వేలకు సంబంధించి ఇటీవల స్టీరింగ్ కమిటీ ఏర్పాటైనందున గణాంకాల కమిటీని రద్దు చేస్తున్నామని కమిటీ సభ్యులకు చెప్పారు. అసలు అప్పటికే ఆ పనిలో ఓ కమిటీ నిమగ్నమై ఉండగా కొత్త కమిటీ ఎందుకు ఏర్పాటైనట్టు? దాన్ని చూపించి పాతది రద్దు చేస్తున్నామని చెప్పటంలో ఆంతర్యం ఏమిటి? వీటికి జవాబిచ్చేవారు లేరు. ప్రభుత్వాలు తీసుకునే ప్రతి నిర్ణయానికీ, వేసే ప్రతి అడుగుకూ గణాంకాలు ప్రాణం. ఏటా బడ్జెట్ ముందు ప్రవేశపెట్టే ఆర్థిక సర్వేనే తీసుకుంటే... దేశంలో ఆహారానికి జనం ఖర్చు చేస్తున్నదెంతో, అది పట్టణాల్లో ఎలావుందో గ్రామీణ ప్రాంతాల్లో ఎలా వుందో తెలుస్తుంది. నిరుద్యోగిత ఏ విధంగా వున్నదో, వ్యవసాయ రంగంపై ఆధారపడి పనిచేస్తున్నవారి సంఖ్య ఎంతో వెల్లడవుతుంది. జనం విద్యకు ఖర్చు చేస్తున్నదెంత... ఆరోగ్యానికి ఖర్చువుతున్నదెంత అనే వివరాలు కూడా తెలు స్తాయి. ఇక పేదరిక నిర్మూలన పథకాలు క్షేత్రస్థాయిలో ఏ మేరకు ప్రభావం చూపాయో, వాటిని మరింత ప్రభావవంతంగా అమలు చేయడానికి ఎటువంటి చర్యలు అవసరమో నిర్ణయించుకోవటా నికి గణాంకాలు తోడ్పడతాయి. అయితే ఈ గణాంకాల విశ్వసనీయత తేలాలంటే ఒక గీటురాయి అవసరం. జనాభా గణాంకాలే ఆ గీటురాయి. విషాదమేమంటే మూడేళ్ల క్రితం ప్రారంభం కావా ల్సిన జన గణన ఇంతవరకూ మన దేశంలో మొదలుకాలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ పదేళ్లకోసారి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ గణన కరోనా మహమ్మారి విరుచుకుపడటంతో సాగలేదు. వాస్తవానికి జనగణన నోటిఫికేషన్ పద్ధతిగా 2019 మార్చిలో విడుదలైంది. దాని ప్రకారం 2020 ఏప్రిల్-సెప్టెంబర్‌లమధ్య తొలి దశలో ఇళ్లు, కట్టడాలు, కుటుంబాలు వగైరాలకు సంబంధించిన సర్వే పూర్తి కావాలి. 2021 ఫిబ్రవరిలో జనాభా గణన ఉండాలి. కానీ 2020 మార్చితో మొదలై ఆ ఏడాది నవంబర్ వరకూ కరోనా వ్యాప్తి తీవ్రంగా ఉండటంతో జనాభా గణన సాధ్యపడలేదు. ఆ తర్వాతైనా వెనువెంటనే ప్రారంభించాలని కేంద్రం అనుకోలేదు. అమెరికా, చైనాలతో సహా ప్రపంచంలో ఎన్నో దేశాలు కరోనా తీవ్రత తగ్గగానే చకచకా రంగంలోకి దిగి జనాభా గణనను జయప్రదంగా పూర్తిచేశాయి. కేవలం ఘర్షణ వాతావరణం నెలకొన్న లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో మాత్రమే జన గణన జరగలేదు. మన దగ్గర ఎందుకు కాలేదో సంజా యిషీ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధపడలేదు. భిన్న మంత్రిత్వ శాఖలకు అనుబంధంగా ఉండే సంస్థలూ, ఇతరత్రా స్వచ్ఛంద సంస్థలూ క్రమం తప్పకుండా సర్వేలు చేస్తున్నాయి. కానీ వాటిని దేంతో సరిపోల్చుకోవాలి? ఏ ప్రాతిపదికన వాటిని విశ్వసించాలి? తాజా జన గణన లేదు కాబట్టి 2011 నాటి జనాభా లెక్కలే వీటన్నిటికీ గీటురాయిగా వినియోగిస్తున్నారు. కానీ ఇందువల్ల వాస్తవ చిత్రం ఆవిష్కరణ కాదు. ఉదాహరణకు 2011 జనగణన ప్రాతిపదికగా మన జనాభా 120 కోట్లని తేలింది. తాజాగా అది 140 కోట్లకు చేరుకుందని చెబుతున్నారు. కానీ పాత లెక్కన పేదరికాన్నీ, ఇతర స్థితిగతులనూ గణిస్తున్నందువల్ల 12 కోట్లమంది నిరుపేదలకు ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) సదుపాయం వర్తించటం లేదని అంటున్నారు. తమ రాష్ట్ర జనాభా పెరిగినందువల్ల అదనపు కోటా కావాలని ఏ ప్రభుత్వమైనా ఏ ప్రాతి పదికన అడగాలి? అందుకు కేంద్రం ఎలా అంగీకరించాలి? అప్పుడప్పుడు వెలువడే ప్రపంచసంస్థల సర్వేలు పేదరికాన్నీ, నిరుద్యోగితనూ, ఇతరత్రా అంశాలనూ చూపుతూ మన దేశం వెనక బడి వుందని చెబుతుంటే కేంద్రం నిష్ఠూరమాడుతోంది. అక్కడివరకూ ఎందుకు... మన సర్వేల రూపకల్పన, అవి వెల్లడించే ఫలితాలు దేశంలో పేదరికం పెరిగినట్టు, అభివృద్ధి జరగనట్టు అభి ప్రాయం కలగజేస్తున్నాయని ప్రధాని ఆర్థిక సలహా మండలి సభ్యురాలు శామికా రవి ఆ మధ్య విమ ర్శించారు. ఈ విషయంలో ఆమెతో ప్రణబ్ సేన్‌కు వాగ్వాదం కూడా జరిగింది. బహుశా గణాంకాల కమిటీ రద్దు న్న అసలు కారణం అదేనా? ఇద్దరి వైఖరుల్లోనూ వ్యత్యాసానికి మూలం జన గణన జరపక పోవటంలో ఉంది. ఆ పనివెనకుచేయకుండా గణాంకాల కమిటీనే రద్దు పర్చటం ఉన్నదు న్నట్టు చూపుతున్నదని అలిగి అద్దాన్ని బద్దలుకొట్టడమే అవుతుంది.

# పాలనపై సరికొత్త ముద్ర!



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూకుడు మీద ఉన్నారు. హైదరాబాద్ నగర చుట్టు పక్కల ప్రాంతాలను ఆక్రమణల చెరనుంచి విముక్తి చేయడానికి ఉక్కు సంకల్పంతో ముందుకు వెళుతున్నారు. ఇందులో భాగంగా హైడ్రాకు సంపూర్ణ అధికారాలు ఇచ్చారు. హైడ్రా కూల్చివేతలతో కబ్జారాయుళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. గడువులోగా రైతుల రుణమాఫీ చేసి శెహభాష్ అనిపించుకున్నారు. ఇదొక్కటే కాదు ఆహార కల్తీపై రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. కల్తీని నిరోధించడానికి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి పరిపాలనలో దూసుకుపోతున్నారు. వీటన్నిటితో పాటు కోఠి ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టారు. తెలంగాణ ఐడెంటిటీని కాపాడటంలో ఎవరికీ తగ్గేది లేదంటున్నారు. హైదరాబాద్ నగరానికి ఏడాదికేడాది ఇతర ప్రాంతాల నుంచి వలస వస్తున్న జనం ఎక్కువయ్యారు. అలాగే సైబరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అనేక పరిశ్రమలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగాలు చేయడానికి హైదరాబాద్ నగరానికి యువతీ యువకులు పోటెత్తడం మొదలైంది. దీంతో హైదరాబాద్ నగరం నలువైపులా విస్తరించడం మొదలైంది.

స్థలాలు ఆక్రమణలకు గురవడంతో..

నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో రియల్ బూమ్ వచ్చింది. ఈ పరిస్థితిని క్యాష్ చేసుకోవడానికి ప్రయత్నించారు ఆక్రమణదారులు. రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండటంతో రియల్టర్లు నిబంధనలకు పాతర వేయడం మొదలెట్టారు. దీంతో హైదరాబాద్ నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో మెజారిటీ స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. వీటిలో ప్రధానంగా చెరువులు, కుంటలు ఉన్నాయి. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు చాలా కాలంగా ఉన్నాయి. అయితే ప్రధానంగా గత పదేళ్లలో ఇవి ఎక్కువయ్యాయి. ఈ ఆక్రమణలపై రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆక్రమణల నుంచి ప్రభుత్వ భూములకు విముక్తి కలిగించాలని నిర్ణయించుకుంది. ఈ ఆలోచనలో నుంచే హైడ్రా పుట్టింది. రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి కారణంగా ఆపరేషన్ హైడ్రాకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తోంది.

ఏ నిర్ణయం తీసుకున్నా..

తెలంగాణ రైతులకు మూడు దశల్లో రుణమాఫీ చేసి చూపించారు ముఖ్యమంత్రి. మూడో విడతలో లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేశారు. తెలంగాణ పాలనను గడీల నుంచి ప్రజల వద్దకు తీసుకువచ్చారు. పాలనలో కొత్త ఒరవడికి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పరంగా ఏ చిన్న నిర్ణయం తీసుకోవాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచిస్తున్నారు. నిర్ణయాల పర్యవసానాలను ముందుగానే బేరీజు వేసుకుంటున్నారు. ఫలానా నిర్ణయం తీసుకోవడం వల్ల సమాజంలో ఏ ఏ వర్గాలకు న్యాయం జరుగుతుంది? అనే విషయాలపై క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నారు. ప్రధానంగా ఆయా రంగాలకు చెందిన నిపుణుల అలాగే బ్యూరోక్రాట్స్ సలహాలు, సూచనలు తీసుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించింది. దీంతో మహిళా లోకంలో ఈ సర్కార్‌కు మంచి మార్కులు పడ్డాయి. ఇదొక్కటే కాదు.. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన మిగతా గ్యారంటీలపై కూడా ఈ సర్కార్ దృష్టి పెట్టింది. అలాగే ప్రజలకు సంబంధించిన అనేక సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధి ప్రదర్శిస్తోంది. పరిపాలనలో పారదర్శకతతో ముందుకెళుతోంది.

ఆహార కల్తీకి చెక్ పెట్టేందుకు..

దశాబ్దకాలంగా హైదరాబాద్ నగరం బాగా విస్తరించింది. ఐటీ కావచ్చు...మరోటి కావచ్చు భాగ్యనగరంలో ఉద్యోగాలకు వచ్చేవారి సంఖ్య బాగా పెరిగిపోయింది. వీరి ఆహారపు డిమాండ్ల కోసం హైదరాబాద్ నగరంలో హోటల్ ఇండస్ట్రీ బాగా డెవలప్ అయింది. దాదాపుగా ప్రతి గల్లీలోనూ హోటళ్లు, రెస్టారెంట్లు పెరిగాయి. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ నుంచి రాత్రి డిన్నర్ వరకు హోటళ్లు, రెస్టారెంట్లపై ఆధారపడే వారి సంఖ్య పెరిగింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హోటల్ ఇండస్ట్రీ కూడా నగరం నలుమూలలా విస్తరించింది. ప్రతి గల్లీలోనూ తోపుడు బండ్లపై పానీపూరీ వంటి తినుబండారాలు అమ్మేవారి సంఖ్య కూడా బాగా పెరిగింది. ఇవే కాదు...నగరంలో ఎటు చూసినా కర్రీ పాయింట్లు పెరిగాయి. బ్రహ్మచారులు ఎక్కువగా ఉండే నివాస ప్రాంతాల్లో కర్రీ పాయింట్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. దీంతో హైదరాబాద్ నగరంలోని అనేక హోటళ్లలో, రెస్టారెంట్లలో యథేచ్ఛగా కల్తీ జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆహార కల్తీపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. నగరంలోని అనేక హోటళ్లు, రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలోని పరిస్థితులపై అందరూ అవాక్కయ్యారు. ఈ నేపథ్యంలో ఆహార కల్తీకి చెక్ పెట్టే ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించుకుంది.

చాకలి ఐలమ్మకు అపూర్వ గౌరవం

తాజాగా, తెలంగాణ అస్తిత్వాన్ని పరిరక్షించేందుకు హైదరాబాద్ నగరంలో ప్రతిష్టాత్మకమైన కోఠి ఉమెన్స్ కాలేజీకి తెలంగాణ వీర మహిళ చాకలి ఐలమ్మ పేరు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ విషయం వెల్లడించారు. అంతేకాదు చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇలా మొత్తం మీద పారదర్శక పాలనతో ప్రత్యర్థులకు సవాల్ విసురుతున్నారు రేవంత్ రెడ్డి.

## ఏడు హామీలను ప్రకటించిన కాంగ్రెస్



ఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికలు వచ్చేనెలలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఏడు హామీలను ప్రకటించింది. ఈ హామీల్లో ఎంఎస్‌పికి మద్దతు ధర, కులగణన సర్వే కూడా ఉన్నాయి. మంగళవారం ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో ఏడు హామీలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఖర్గేతోపాటు, కాంగ్రెస్ హర్యానా చీఫ్ ఉదరు భాన్, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, హర్యానా ఎన్నికల ఎఐసిసి పరిశీలకులు అశోక్‌గెహ్లాట్, అజరు మాకెన్, ప్రతాప్‌సింగ్ బజ్వాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రటించిన ఈ హామీలకు 'సాత్ వాదే, పక్కే ఇరాదే' అనే పేరుపెట్టాం. మేము ప్రకటించిన ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తాం. అందుకే ఈ హామీలకు ఈ పేరు పెట్టాం' అని ఆయన అన్నారు. కాగా, మహిళా సాధికారిత కింద గ్యాస్ సిలిండర్ రూ. 500లకే కాంగ్రెస్ ఇవ్వనుంది. ప్రతినెలా 18-60 ఏళ్ల లోపు ఉన్న మహిళలందరికీ రూ. 2000 ఇస్తామని ఆ పార్టీ వాగ్దానం చేసింది. - సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ప్రతినెలా రూ.6 వేలు పెన్షన్. అలాగే ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. 25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స. రైతుల సంక్షేమం కోసం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టపరమైన హామీ. కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కులగణనలో సర్వేలో క్రిమీ లేయర్ పరిమితిని రూ.6 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5వ తేదీన ఒక దశలో పోలింగ్ జరగనుండగా, 8వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి. 90 అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్, బిజెపి, జెజెపి పార్టీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది.

## సెప్టెంబర్ 21న సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న అతిషి..!



ఢిల్లీ : సెప్టెంబర్ 21న ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అతిషి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు సంబంధించి.. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణ స్వీకారం గురించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తెలియజేసారు. ఈ క్రమంలో.. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్‌కి తన రాజీనామాను సమర్పించారు. అతిషి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి దావా వేశారు. అయితే ప్రమాణ స్వీకార తేదీకి సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ ఎలాంటి తేదీని ప్రకటించలేదు. ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిని ప్రకటించనుండటంతో అతీషీ కొత్త కేబినెట్‌గా మారనుంది. కొత్త కేబినెట్‌లో పాత ముఖాలందరికీ అవకాశం దక్కవచ్చని భావిస్తున్నారు. మరోవైపు.. అతిషి ముఖ్యమంత్రి కానుండటంతో అందులో ఇద్దరు కొత్త ముఖాలు చేరనున్నాయి. కొత్త మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న పదవులపై ప్రాంతీయ, కుల సమీకరణాలను పరిష్కరించేందుకు పార్టీ ప్రయత్నిస్తుంది. కాగా.. షెడ్యూల్డ్ కులాల సభ్యుడు మంత్రివర్గంలో చోటు దక్కించుకునే అవకాశం ఉండగా రెండవది పూర్వాంచల్‌తో సహా మరే ఇతర ప్రాంతం నుండి ఒకరికి దక్కవచ్చని చెబుతున్నారు.

రేసులో ఉన్న పేర్లు ఇవే:

ప్రస్తుత మంత్రివర్గాన్ని మార్చేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా లేరని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత మంత్రులకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదే సమయంలో మిగిలిన రెండు మంత్రి పదవుల కోసం పలువురు ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. సోమనాథ్ భారతి, దుర్గేష్ పాఠక్, సంజీవ్ ఝా, దిలీప్ పాండే, మహేంద్ర గోయల్ జనరల్ సీటుపై మంత్రి రేసులో ఉన్నారు. మరోవైపు.. కులదీప్ కుమార్, విశేష్ రవి, గిరీష్ సోనీలు ఎస్టీ కోటా నుంచి మంత్రుల రేసులో ఉన్నారు. కాగా.. ఢిల్లీ కేబినెట్‌కు సంబంధించి గురువారం నాటికి నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే.. రాష్ట్రపతి నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే.. శుక్రవారం కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది.

తొలి కేబినెట్‌లో మహిళా సమ్మాన్ యోజన:


ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన అతిషి నేతృత్వంలో ఏర్పాటవుతున్న ఢిల్లీ ప్రభుత్వ తొలి మంత్రివర్గంలో ఢిల్లీ ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన బిల్లుకు ఆమోదం పొందే అవకాశం ఉంది. అక్టోబరు మొదటి వారంలో కొత్త ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నారు. ఇందులో ఢిల్లీ ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజనపై ప్రముఖంగా చర్చించనున్నారు. ఈ పథకం కోసం ఢిల్లీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2,000 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద ఢిల్లీలో 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఉద్యోగం చేస్తున్న లేదా ఆర్థిక ప్రయోజనాలను పొందుతున్న మహిళలు ఈ పథకం ప్రయోజనం పొందలేరు. అంతే కాకుండా.. ఢిల్లీ జల్ బోర్డు యొక్క బిల్లు మాఫీ పథకం సహా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఇతర అంశాలపై చర్చించనున్నారు.

## కేటీఆర్‌కు మంత్రి దామోదర రాజనర్సింహా హెచ్చరిక..!



**హైదరాబాద్, :** ప్రభుత్వ దవాఖాన్లను నాశనం చేసే కుట్రలను మానుకో అని కేటీఆర్‌కు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా హెచ్చరించారు. గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లి, ఇక్కడికి ట్రీట్‌మెంట్ కోసం వచ్చే నిరుపేదల మనో స్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరం. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కార్పొరేట్ హాస్పిటళ్లు ఏ విధంగా ఎదిగాయో ప్రజలందరికీ తెలుసు. ప్రభుత్వ దవాఖాన్లను ఎలా దెబ్బతీశారో కూడా జనాలు మర్చిపోలేదు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖాన్లను పది సంవత్సరాల పాటు నాశనం చేసిన బీఆర్ఎస్, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహా కుట్రలు చేయడం సిగ్గుచేటు. గాంధీ వంటి టెర్షియరీ కేర్ హాస్పిటళ్లకు అత్యంత విషమంగా ఉన్న పేషెంట్లు వస్తారు. చివరి నిమిషం వరకూ వాళ్ల రోగాన్ని నయం చేసి, ఎలాగైనా వాళ్లను బ్రతికించేందుకు డాక్టర్లు తమ శక్తిమేర ప్రయత్నిస్తారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండడం వల్ల కొంత మంది ప్రాణాలు కోల్పోతారు. అందుకే దేశంలోని ఏ టెర్షియరీ కేర్ హాస్పిటల్‌లోనైనా, ప్రతి నెలా పదుల సంఖ్యలో మరణాలు జరుగుతుంటాయి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మరణాలు జరిగాయంటూ నంబర్లను భూతద్దంలో పెట్టి చూపించే ప్రయత్నాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్నారు. ఆయన అజ్ఞానికి, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే ఆయన సహజ గుణానికి ఆయన మాటలు అద్దం పడుతున్నాయి. గాంధీని నాశనం చేసి, పేషెంట్లను రానీయకుండా చేసి కార్పొరేట్ హాస్పిటళ్లకు లబ్ది చేకూర్చాలని ఆయన కుట్ర పన్నుతున్నారు. ఆ కుట్రలో భాగంగానే గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లుతున్నారు. ఇకనైనా ఇలా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోకపోతే, ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారు అని దామోదర రాజనర్సింహా పేర్కొన్నారు.

## ప్రధాని మోడీ వంద రోజుల పాలన ట్రైలర్ మాత్రమే..



**హైదరాబాద్, :** ప్రధాని మోడీ వంద రోజుల పాలన ట్రైలర్ మాత్రమే అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. వరసగా మూడు సార్లు బీసీ నేత ప్రధాని ఐన ఘనత మోడీకి దక్కిందన్నారు. దీనిని రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. గత వందరోజుల్లోనే చారిత్రక, వికసిత భారత్ దిశగా నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో మూడు రాష్ట్రాల్లో గెలిచిన కాంగ్రెస్ వంచిస్తోందన్నారు. వికసిత భారత్ సంకల్ప రోడ్ మ్యాప్ దిశగా మోడీ పాలన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేల రైతులకు పెద్ద పీట అని తెలిపారు. నేషనల్ హైవేలు, రైల్వే లైన్లు, ఓడ రేవులు నిర్మాణం వంద రోజుల్లో చేపట్టామన్నారు. 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ కు అయుశ్మాన్ భారత్ వర్తింపు అని తెలిపారు. దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలో 75 వేల సీట్లు పెంపు అన్నారు. పేపర్ లీకేజీ నివారణకు కొత్త చట్టం తీసుకొచ్చామని తెలిపారు. మోడీ ఈ వంద రోజుల పాలన ట్రైలర్ మాత్రమే అన్నారు. వంద రోజుల పాలనపై మేము చర్చకు సిద్ధం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లతో డిబేట్ కు సిద్ధమని తెలిపారు.

# విలీనం కాదు.. విమోచనం కాదు.. ముమ్మాటికీ ప్రజా విద్రోహ దినం!



సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రాధాన్యత కలిగిన రోజు మాత్రమే కాదు, ఇప్పటికీ చర్చనీయాంశంగానే మిగిలిన రోజు. 1948 సెప్టెంబర్ 17ను తెలంగాణకు విమోచన దినోత్సవం అని, భారత్‌లో విలీనమైన రోజని, తెలంగాణ ప్రజలకు విద్రోహం జరిగిన రోజు అని చర్చ ఇంకా కొనసాగుతూనే ఉంది. చరిత్రలో పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి, ప్రాణాలర్పించిన కమ్యూనిస్టుల పాత్రను కనుమరుచేసే కుట్రలు జరుగుతున్నాయి. వాస్తవ చరిత్రను వక్రీకరించి, వక్రభాష్యాలు చెప్పి నేటి తరం తెలంగాణ ప్రజల మనసులను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ చారిత్రాత్మక దినాన్ని తమ పార్టీ త్యాగాల ఖాతాలో వేసుకునేందుకు రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. వాస్తవంగా జరిగింది ఏమిటి? ప్రజల పూర్తి సహకారం, భాగస్వామ్యంతో జరిపిన సాయుధ పోరాటంతో హైదరాబాద్ రాష్ట్రంలో కమ్యూనిస్టుల ఆధిపత్యం పెరిగింది. వారు నిజాంకు, దొరలకు ముచ్చెమటలు పట్టించారు. 1947 ఆగస్టు 15న దేశ స్వాతంత్ర ప్రకటన రావడంతో సంస్థానాలను దేశంలో విలీనం చేయాలనే ప్రతిపాదన ముందుకు వచ్చింది. దీంతో నిజాం సంస్థానం స్వాధీనానికి ప్రభుత్వం నడుం కట్టింది. అప్పటికే భయాందోళనలో ఉన్న నిజాం ప్రభువు బెట్టు చేయడంతో పోలీస్ (సైనిక) చర్య అనివార్యమైంది. 1948 సెప్టెంబర్ 17న దేశ హోంశాఖ మంత్రి వల్లభాయ్ పటేల్‌తో రాజీపడి ఏడవ నిజాం తన అభిప్రాయాన్ని మార్చుకున్నాడు. దీనినే రాజకీయ పార్టీలు రకరకాలుగా వ్యాఖ్యానించడం పరిపాటి అయ్యింది.

### విలీనమూ లేదు.. విమోచనా జరగలేదు!

1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమైనట్లు కనిపించినా, అది అసంపూర్ణమే. నిజాం ప్రభువుకు తగిన గౌరవమే దక్కింది. ఆయనకు ఎలాంటి శిక్షా విధించలేదు. ఆయన అరాచకాలు కూడా కొనసాగాయి. విమోచనం జరిగింది, అనుకుంటే నిజాం ఇక్కడి నుండి పారిపోవాలి లేదంటే అతని అధికారాలు, ఆస్తులు జప్తు చేయబడాలి. చేసిన దుర్మార్గాలకు గాను శిక్ష అనుభవించాలి. కానీ అలాంటివేమి జరగలేదు. భారత ప్రభుత్వానికి నిజాంకు మధ్య యథాస్థితి కొనసాగించే ఒప్పందం మాత్రమే కుదిరింది. సర్ఫేఖాస్ భూములు ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. ఏడవ నిజాం నవాబు ప్రజలను పీడించి కూడబెట్టిన బంగారం, నగలు, వజ్రాలు ఇతర దేశాలకు స్వేచ్ఛగా తరలించబడ్డాయి. అంతేకాదు 1850 జనవరి నుండి 1956 అక్టోబర్ వరకు రాజ్ ప్రముఖ్‌గా రాజభవన్‌లోనే ఉండి అధికారం చలాయించారు. ఆపరేషన్ పోలో తర్వాత1971 వరకూ సంవత్సరానికి 50 లక్షలు రాజభరణంగా నిజాంకు చెల్లించారు. వీటికి పన్ను మినహాయింపు ఇచ్చారు. నాటి ప్రధాని ఇందిరా గాంధీ దీనిని రద్దు చేసింది. గ్రామాలలో 1948 నాటికి ప్రజల తిరుగుబాటు పెరిగి, కమ్యూనిస్టు పార్టీ బలపడడం భారత ప్రభుత్వం గమనించింది. దీనికి తోడు దున్నే వాడిదే భూమి ప్రాతిపదికగా 10 లక్షల ఎకరాలు ప్రజల స్వాధీనం అయ్యింది. 3000 గ్రామాలలో గ్రామ రాజ్య కమిటీలు ఏర్పడ్డాయి. దీనిని ప్రమాదంగా భావించిన భారత ప్రభుత్వం (కాంగ్రెస్ పాలకులు) నిజాంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. అంతకుమించి విలీనం జరగలేదు. విమోచన అంతకంటే జరగలేదు. అందుకే 1948 సెప్టెంబర్ 17లో జరిగింది ముమ్మాటికి ప్రజా విద్రోహమే.

### ప్రజా విద్రోహ చర్యలు చేపట్టి..

సుదీర్ఘకాలం పోరాడి, రక్తతర్పణం చేసి ప్రజలు సాధించుకున్న హక్కులని కోల్పోయారు. స్వాధీన పరచుకున్న భూమి మళ్లీ దొరల పాలయ్యింది. రూమీ టోపీలతో గ్రామాలను వదిలి హైదరాబాద్ చేరిన దొరలు ఖద్దరు టోపీలతో వచ్చి గ్రామాలపై పెత్తనం కొనసాగించారు. ప్రజా విముక్తి కోసం ఏర్పడ్డ సంఘాలు తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొన్నాయి. కమ్యూనిస్టు పార్టీ దళాలు భారత సైన్యం తుపాకులకు బలయ్యాయి. నిజాంపై తిరుగుబాటు చేసిన సుమారు నాలుగువేల మంది కిరాతకంగా హత్య చేయబడ్డారు. పౌర ప్రజాస్వామిక హక్కులు అడుగంటాయి. హైదరాబాద్ సంస్థానంలో నిజాం, దొరలు, రజాకార్లు చేసిన దురాగతాలపై ఎలాంటి విచారణలు జరగలేదు, ఎలాంటి శిక్షలనూ విధించలేదు. నిజాంపై తిరుగుబాటు చేసి అక్రమ నిర్బంధం పాలైన కవులు, రచయితలు, ఉద్యమకారులను జైళ్ల నుండి విడుదల చేయలేదు. ఇవన్నీ ప్రజా విద్రోహ చర్యలే కదా. అందుకే తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహమని నినదించక తప్పదు.

### ఉనికే లేని పార్టీల ఆర్భాటమే జాస్తి!

సెప్టెంబర్ 17ను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రతిపాదనలు కూడా వస్తున్నాయి. దీని కోసం ఈ ఉద్యమంతో ఏ సంబంధం లేని రాజకీయ పార్టీలు హడావిడి చేయడం ఆశ్చర్యం గొలిపే విషయం. ఈ సందర్భంలో నిజాంతో ఒప్పందం చేసుకున్న కేంద్రంలో ని జాతీయ ప్రభుత్వం కూడా ద్రోహంలో భాగస్వామనే చెప్పాలి. బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్ వంటి పార్టీల విషయానికి వస్తే ఆ ఉద్యమ సమయానికి ఈ పార్టీలు మనుగడలోనే లేవు. కానీ వీటి ఆర్భాటమే మరీ ఎక్కువగా ఉంది. చరిత్రను ఎప్పుడూ వాస్తవిక దృష్టి తోనే చూడాలే తప్ప, తమదైన దృష్టితో చూడరాదు.

# ఎస్‌జీటీలపై వివక్ష ఇంకెన్నాళ్లు..




తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యావ్యవస్థలో అధిక సంఖ్యలో ఉన్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులపైన అంతులేని వివక్ష కొనసాగుతున్నది. పాఠశాల విద్యావ్యవస్థకు పునాది అయినా ప్రాథమిక పాఠశాలలను సంరక్షిస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు అటు పదోన్నతుల్లో ఇటు వేతన స్థిరీకరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఉపాధ్యాయ సంఘాలకు సభ్యత్వాలు ఇవ్వడంలో వివిధ ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలకు ముందు వరుసలో ఉండే వీరిని అటు ప్రభుత్వం, ఇటు సంఘాలు పట్టించుకోకపోవడం వల్ల వారి సమస్యలు తీరక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం, ప్రాథమిక పాఠశాలలో ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయులు ఉండాలనే అశాస్త్రీయమైన నిబంధన వల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. రాష్ట్రంలోని సింహభాగం ప్రాథమిక పాఠశాలలో సగటున ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గిందని ఉన్న రెండు పోస్టుల్లో ఒకటి తీసేస్తారు లేదా డిప్యూటేషన్ పంపిస్తారు. గ్రామంలోని తల్లిదండ్రులు ఒక్కరితో బడి ఎలా నడుస్తుందని వారి పిల్లలను ప్రైవేట్ బడులకు పంపిస్తున్నారు. చివరకు పిల్లల సంఖ్య జీరో అయిందని ఆ బడి మూసివేసే పరిస్థితి వస్తున్నది. ఇలా రాష్ట్రంలో గత మూడేళ్లలో దాదాపుగా 1500 ప్రాథమిక పాఠశాలలను జీరో విద్యార్థుల నమోదు కారణం చేత మూసివేశారు. 317జీవో, ఇటీవల జరిగిన బదిలీల వల్ల రాష్ట్రంలో 20% పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలిపోయాయి. విద్యాహక్కు చట్టం నిబంధనలు సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ఇచ్చి పనిభారం తగ్గించాలని ఎస్‌జీటీ ఉపాధ్యాయులు వేడుకుంటున్నారు.

### పదోన్నతులలో తీవ్ర అన్యాయం!

పాఠశాల విద్యావ్యవస్థలో 65 వేల పైగా ఉన్న ఎస్జీటీలకు ఇటీవల జరిగిన పదోన్నతులలో తీవ్ర అన్యాయం జరిగినది. ఉద్యోగులకు సంబంధించి వివిధ క్యాడర్లలో రెండేళ్లకే పదోన్నతి వస్తే ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు మాత్రం 20-25 ఏండ్లు గడిచిన పదోన్నతి అందని ద్రాక్షగా మారినది. ఉమ్మడి రాష్ట్రంలో గతంలో అదనపు విద్య అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత దాన్ని రద్దు చేయడం వల్ల ఉద్యోగ కాలంలో వచ్చే నాలుగు ఇంక్రిమెంట్లను ఎస్‌జీటీలు కోల్పోయారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్జీటీలకు నెలకు రూ.125 అదనపు అలవెన్స్ ఇస్తున్నారు. ఇంత తక్కువ భత్యం ఇవ్వడం తమను అత్యంత దారుణంగా అవమానించడమే అని ఎస్‌జీటీలు వాపోతున్నారు. అలాగే ఇటీవల జరిగిన పండిత పీఈటీ అప్‌గ్రేడేషన్‌లో అన్ని అర్హతలు ఉన్న ఎస్జీటీలకు పదోన్నతులు దక్కకపోవడం వలన ఎస్జీటీలు తీవ్ర నిరాశలో ఉన్నారు.

### ప్రతి పీఆర్సీలోను అన్యాయమే..!

రాష్ట్రంలో సింహభాగం ఉన్న ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ప్రతి వేతన సవరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఒకే విద్యా అర్హతలు కలిగి పాఠశాల విద్యలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఎస్‌జీటీలకు వేతన వ్యత్యాసం అంతకంతకు పెరుగుతున్నది. 2010 పీఆర్సీలో ఎస్‌జీటీలకు రూ. 10,900 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ.14,860గా ఉంది. కానీ 2015 పీఆర్సీలో ఎస్‌జీటీలకు జీతం రూ. 21,230 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ. 28,940కి పెరిగినది. 2020 పీఆర్సీలో ఎస్‌జీటీల జీతం రూ. 31,040కి పెరగగా స్కూల్ అసిస్టెంట్ల జీతం రూ. 42,300 అయినది. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఇవ్వనున్న రెండవ వేతన సవరణలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు ఎస్ఏల జీతం 77 వేలకు పైగా ప్రతిపాదించగా ఎస్జీటీల వేతనంను కేవలం 62000 మాత్రమే ప్రతిపాదించాయి. వీరికి ఇటు సంఘాలు అటు ప్రభుత్వం వేతన స్థిరకరణలో తీవ్ర అన్యాయం చేస్తున్నాయి.

### ఓటు హక్కు కల్పించాలి!

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోవడం వల్ల ఎస్జీటీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. కావున మొదటగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అందరి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి. అలాగే ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్‌ల వేతన వ్యత్యాసం తగ్గించి పీఆర్సీలో బేసిక్ జీతం పెంచాలి. 12 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఎస్‌జీటీ ఉపాధ్యాయుడికి స్కూల్ అసిస్టెంట్ హోదా ఇవ్వాలి. అలాగే 24 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎస్‌జీటీకి జీహెచ్‌ఎం హోదా ఇవ్వాలి. విద్యా హక్కు చట్టం నిబంధనను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించి ఎస్‌జీటీల పనిభారాన్ని తగ్గించాలి. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని నియమించాలి. ఎస్‌జీటీ ఉపాధ్యాయుడికి తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్న ఎఫ్.ఎల్.ఎన్, సీసీఈ కార్యక్రమాలను రద్దు చేయాలి. పాఠశాల విద్యలో పునాది అయిన ప్రాథమిక విద్యను సంరక్షిస్తే నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఎదుగుతారు.

# మణిపూర్ బాధ్యతలకు కేంద్రం తిలోదకాలు




మణిపూర్‌లో జాతి ఘర్షణలు ప్రజ్వరిల్లి ఇప్పటికి 16 నెలలు గడచిపోయాయి. వీటిలో 250 మందికి పైగా మరణించగా మరి ఎంతోమంది హింసాకాండలో గాయపడ్డారు. 60,000 మంది ప్రజలు నివాసాలు కోల్పోయి శరణార్థులుగా బతుకుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణకు దారి తీసిన మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైనాయి. పరిస్థితి మరింత దిగజారి జాతి విభజన మరింత తీవ్రం కావడానికి దారి తీశాయి. కేవలం కుకీ ప్రాబల్యం గల కొండ ప్రాంతాలకూ, మెయితీలు ప్రధానంగా ఉన్న లోయ ప్రాంతానికి మధ్య ఒక రక్షిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికే 60,000 మంది కేంద్ర పోలీసు బలగాలు పనికి వస్తున్నాయి. గత 15 రోజుల్లో పరిస్థితి గణనీయంగా దిగజారింది. పశ్చిమ జిల్లాలో మెయితీలు ప్రధానంగా వుండే ప్రాంతం కౌట్రక్‌లో సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇద్దరు వ్యక్తులు చంపివేయబడగా డ్రోన్ దాడిలో తొమ్మిది మంది గాయపడ్డారు. ఈ దాడి వెనుక కొందరు కుకీ తీవ్రవాదులు ఉన్నారని సందేహాలున్నాయి. అలాగే మరో ప్రాంతంలో ఒక రాకెట్ దాడి కూడా జరిగింది. సెప్టెంబర్ ఆరున జిరిబాం జిల్లాలో ముగ్గురు సాయుధ తీవ్రవాదులతో సహా ఐదుగురు చంపబడ్డారు. రెండు రోజుల తర్వాత పశ్చిమ ఇంఫాల్ జిల్లాలోని మెయితీ ప్రాంతం దాటి మధ్యంతర ప్రదేశంలోకి ప్రవేశించినందుకు కుకీ మూలాలు గల ఒక మాజీ సైనిక ఉద్యోగిని కొట్టి చంపారు.

### అసలు సమస్య

వాస్తవం ఏమంటే ఒకరికి సంబంధించిన ప్రాంతంలోకి మరొకరు అడుగు పెట్టే పరిస్థితే లేదు. తాజాగా ఈ హింసా ప్రజ్వలన తర్వాత ఇంఫాల్ తదితర జిల్లాల్లో తీవ్ర స్థాయిలో విద్యార్థుల నిరసనలకు కారణమైంది. భద్రత సలహాదారును, డిజిపి ని తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు. కుకీ తీవ్రవాదులతో ఆపరేషన్ నిలుపుదల ఒప్పందాన్ని (ఎఒఒ) రద్దు చేయాలనే ఉమ్మడి కమాండ్ కంట్రోల్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని వారు కోరుతున్నారు. పోలీసులతో ఘర్షణలు ఇంఫాల్ తూర్పు పశ్చిమ జిల్లాలలో కర్ఫ్యూ విధించడానికి దారితీశాయి. ఇంటర్నెట్, మొబైల్ డేటా కూడా నిలిపివేయ బడ్డాయి. ఇరుపక్షాలతో సంప్రదింపులు, చర్చలు జరిపి రాజకీయ సమస్యను పరిష్కరించడంలో వైఫల్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు, అలాగే చీలికల మధ్య శాంతిని కాపాడటానికి భద్రత బలగాలపై అతిగా ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల కేంద్ర పోలీస్ బలగాలు ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ ఒక అనివార్యమైన స్థానంలోకి వచ్చాయి. మెయితీ రాజకీయ పక్షాలు అస్సాం రైఫిల్స్‌ను, ఇతర కేంద్ర బలగాలను ఉపసంహరించాలని కోరుతున్నాయి. కుకి తీవ్రవాదులు డ్రోన్లను, రాకెట్లను ప్రయోగించటం వల్ల బయటి శక్తులు చొరబడుతున్నాయనే ఆందోళన మరింత పెరిగింది. ఇది జాతీయ భద్రతకు ముప్పు అవుతుంది.

### ముఖ్యమంత్రి పాక్షిక వైఖరి

కుకీ మిలిటెంట్ గ్రూపులతో ఆపరేషన్ల నిలుపుదల ఒప్పందం రద్దు చేయాలనే డిమాండ్ ముఖ్యమంత్రి ఎన్.బిరేన్ సింగ్ నుంచి కూడా రావడం వల్ల కొండ ప్రాంతాల్లో మరోసారి తిరుగుబాటు కార్యక్రమాలు మొదలవవచ్చు. తిరుగుబాటును అణచివేయటానికి సైన్యాన్ని మోహరించే పరిస్థితీ రావచ్చు. మెయితీ తెగ వారికి గిరిజన ఎస్టీ ప్రతిపత్తి కల్పించాలనే కోర్కెతో మొదలైన ఆందోళన, దానికి కుకీ-జో తెగల వారి నుంచి వచ్చిన ప్రతికూల స్పందన, ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ పాక్షిక పాత్ర వహించడం వల్ల మరింత తీవ్రతరమైంది. ఆయన కొన్ని మెయితీ తీవ్రవాద సంస్థల పట్ల సానుకూల సహాయ పాత్ర వహిస్తున్నారు. ఇటీవలనే బయిటకు వచ్చిన ఒక ఆడియో ఫైల్‌ను అల్లర్లపై దర్యాప్తు జరుపుతున్న విచారణ కమిషన్‌కు సమర్పించారు. ముఖ్యమంత్రి తన అధికార నివాసం నుంచి మాట్లాడుతున్నట్టు పోలీసు ఆయుధాగారం నుంచి వేలాది ఆయుధాలు కొల్లగొట్టిన వారి పట్ల ఆయన అనుకూలంగా ఉన్నట్లు ఆ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. బిరేన్ సింగ్ ముఖ్యమంత్రిగా నిష్పాక్షిక వైఖరి అనుసరించకపోవటమే సమస్యకు మూల కారణం.

### కేంద్రం, బిజెపి బాధ్యతా రాహిత్యం

మోడీ ప్రభుత్వం, బిజెపి కేంద్ర నాయకత్వం ముఖ్యమంత్రి పాక్షిక పాత్ర పూర్తిగా తెలిసి కూడా అతన్నే పదవిలో కొనసాగిస్తున్నారు. రాజకీయ స్థాయిలో చూస్తే బి.జె.పి, ఆర్.ఎస్.ఎస్ లు మెయితీ తీవ్రవాద జాతిదురభి మానానికి మరింత ఆజ్యం పోయడానికే పాల్పడుతున్నాయి. ఈ తీవ్రవాద సంస్థ వ్యవస్థాపకుడైన టెంగోల్ ఎల్ సనజోబా ను రాజ్యసభ సభ్యుడిని చేయటమే ఇందుకు నిదర్శనం. ఈ సుదీర్ఘమైన ప్రతిష్టంభన అన్ని తరగతుల వారిలోనూ తీవ్రవాదాన్ని మరింత బలోపేతం చేయడానికి కారణమైంది. ప్రధాని నరేంద్ర మోడీ గత 16 నెలల్లో ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదంటే మణిపూర్ పట్ల కేంద్ర బాధ్యతను విస్మరించటం ద్వారా మరింత పచ్చిగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నేరుగా రంగంలోకి దిగాలి. ప్రధాన జాతుల గ్రూపులతో రాజకీయ సంప్రదింపుల ప్రక్రియ ప్రారంభించటం జరగాలి. శాంతియుత సాధారణ పరిస్థితులను సృష్టించే వాతావరణం కావాలి. అన్ని జాతుల, పౌరుల హక్కులు రక్షించబడాలి. మణిపూర్‌లో ఈ రోగగ్రస్త భాగాన్ని శస్త్ర చికిత్సతో దేహం నుంచి తొలగించకపోతే అది మొత్తం ఈశాన్య భారతంలోనే చాలా తీవ్రమైన పర్యవసానాలకు దారితీస్తుంది.